ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 26, జులై 2026
16 పేజీలు





2లో

## రామనామంతో వరుణదేవుడికి వేడుక..!




# గుత్తేదారుగా... వైద్య విధానాధికారి..!!

ఇల్లందు, జూలై 25, ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత కలిగిన ఓ వైద్య విధానాధికారి (సూర్యుడు), తన అధికార పరిధిని సేవల అభివృద్ధికి కాకుండా వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. సూర్య ప్రతాపాన్ని చూపిస్తూ తన కిరణాలను అధికార హోదాతో ఆసుపత్రుల అభివృద్ధి పనుల నుంచి ఔట్‌సోర్సింగ్ సిబ్బంది నియామకాల వరకు ప్రతి అంశంలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రతాపన్ని చూపిస్తూ , గుత్తేదారు పాత్ర పోషిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారికంగా వైద్యుడిగా వేతనం పొందుతూనే, అనధికారికంగా కాంట్రాక్టు వ్యవహారాల్లో కమిషన్లు పొందుతున్నారనే ఆరోపణలు జిల్లాలో సంచలనం రేపుతున్నాయి.

2లో

**ఆసుపత్రుల్లో అభివృద్ధి, ఆధునికీకరణ పనులన్నీ ఆయన ఆధీనంలోనే**

**వైద్యుడిగా వేతనం.. గుత్తేదారుగా కమిషన్‌లు**

**పలు ఔట్ సోర్సింగ్ సిబ్బంది నుంచి నెలవారీ మామూళ్లు..?**

**ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధుల వద్ద విధేయుడిగా "బాబు" నట సార్వభౌముడు**

**తెర వెనుక నా సామిలా బాబు స్కెచ్‌లు**

## అడవులు కాపాడే తీరు ఇదేనా..?



**ఇసుక లారీల కోసం ఇంత విధ్వంసం దేనికి?**

**పచ్చని అడవుల్లో లారీలకు ఎర్ర తివాచీ పరిచింది ఎవరు?**

**మనుబోతుల గూడెం ఘటనపై మండి పడుతున్న అటవీ సిబ్బంది.... మణుగూరులో చేస్తుంది ఏంటి?**

**ఏ ప్రయోజనాల కోసం చెట్ల నరికివేత,గుట్టల తవ్వకాలకు అనుమతులు ఇస్తున్నారు**

**నిన్న,మొన్నటి వరకు లేని రోడ్లు ఎప్పటి నుంచో ఉన్నట్లు ఎలా సృష్టించారు.**

**అటవీ చట్టాలన్నీ ఆదివాసీల పైనే ప్రయోగం**

2లో

మణుగూరు,ప్రభాతవార్త, జులై 25 : అడవులు కాపాడటం అంటే అడ్డగోలుగా అధికారులే దగ్గరుండి రిజర్వ్ ఫారెస్ట్ లో విధ్వంసం సృష్టించటం అనే నినాదాన్ని అటవీశాఖ గట్టిగా ప్రచారం చేసుకుంటు న్నారు. ఇసుక రీచ్ ల కోసం తమ అధికారాలన్ని తాకట్టు పెట్టి అడవుల్లో అలజడి సృష్టిస్తూ కొందరు అటవీ సిబ్బంది తమ జేబులు నింపుకుంటున్నారు. అశ్వాపురం మండలం పరిధిలోని మనుబోతుల గూడెం గిరిజన గ్రామంలో ఇటీవల పోడు భూముల్లో మొక్కలు నాటడం కోసం అటవీశాఖ ప్రయత్నించిన సందర్భంగా చెలరేగిన గొడవలో ఆదివాసీలు,అటవీ సిబ్బంది గాయాలపాలైన సంగతి అందరికీ తెలిసిందే.



## వైద్యుల నిర్లక్ష్యమే ప్రాణం తీసిందా..?

**గిరిజన మహిళా సర్పంచ్ మృతితో భద్రాచలంలో ఉద్రిక్తత**

**మరణాన్ని దాచిపెట్టి ఖమ్మం తరలింపు నాటకమా..?**

**ఆసుపత్రి ఎదుట బంధువుల ఆగ్రహం..**

**వైద్యుడిని బయటకు తీసుకురావాలంటూ ధర్నా..**

**భారీగా మోహరించిన పోలీసులు**

**న్యాయ విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలి సర్పంచుల సంఘం, సీపీఐ డిమాండ్**

భద్రాచలం, జూలై 25 (ప్రభాతవార్త): భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ సమీపంలోని ఓ ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాల్వంచ మండలం దంతెలబోరు గ్రామ గిరిజన మహిళా సర్పంచ్ వెంకటరమణ మృతి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.

2లో

### ఈ ఏడాది నుంచే మధిరలో ప్రభుత్వ ఇంజినీరింగ్

# కళాశాల తరగతులు..

**ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఇంజనీరింగ్ తరగతుల నిర్వహణ**

**కళాశాల కోసం 50 ఎకరాల భూమి కేటాయింపునకు ఆదేశాలు**

**ఉన్నతస్థాయి నిపుణుల కమిటీ ఏర్పాటుతో వేగవంతమైన చర్యలు**

మధిర జూలై 25 ప్రభాతవార్త మధిర నియోజకవర్గ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలతో ముందుకు సాగుతోంది. ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్. నెం.25, తేదీ 18.07.2026 ద్వారా మధిరలో నూతన ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల స్థాపనకు అనుమతి మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది నుండే ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం తరగతులను ప్రారంభించాలని ముందుకు అవసరమైన తరగతుల నిర్వహణకు గాను మధిర లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఉన్నత సాంకేతికవిద్య శాఖ కమిషనర్ ఎ. శ్రీదేవసేన కమిటీ సభ్యులు శనివారం పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు.

2లో

# ఈ ఏడాది నుంచే మధిరలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల తరగతులు

మొదటిపేజీ తరువాయి

ఇదిలా ఉండగా ప్రభుత్వం ఇంజనీరింగ్ కళాశాల నూతన భవన నిర్మాణాలకు గాను మధిర పట్టణము పరిసర ప్రాంతాల్లో 50 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అధికారిక లేఖ రాయడం జరిగినట్లు తెలిసింది. భూమి కేటాయింపు పూర్తయిన అనంతరం అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏ ఐ సి టి ఈ) అనుమతులు పొందేందుకు అవసరమైన ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు లేఖలో పేర్కొన్నారు. అలాగే కళాశాలకు సంబంధించిన కోర్సులు, సిబ్బంది, ఇతర సౌకర్యాలపై ప్రత్యేక ఉత్తర్వులు తరువాత జారీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. అదే సమయంలో మధిర ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు సంబంధించి ప్రారంభించాల్సిన బీటెక్ కోర్సులు, విద్యార్థుల ప్రవేశ సామర్థ్యం (ఇంటేక్), అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, మౌలిక వసతులు, ఏఐసీటీఈ ప్రమాణాలకు అనుగుణంగా అవసరమయ్యే సౌకర్యాలు, ఆర్థిక వ్యయంపై సమగ్ర నివేదిక రూపొందించేందుకు ప్రభుత్వం ప్రొ.శ్రీరామ్ వెంకటేష్ – కార్యదర్శి, (తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్) ఆర్. ఏ. పుల్లయ్య – కార్యదర్శి, (స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్), డా. కె. వెంకటేశ్వరరావు – ప్రొఫెసర్, (నానో సైన్స్ అండ్ టెక్నాలజీ, జేఎన్‌టీయూహెచ్) డా. బి. విష్ణు వర్ధన్ – సీనియర్ ప్రొఫెసర్ (సీఎస్ఈ), జేఎన్‌టీయూసీఈ, (మంథని) డా. ఆర్. దుర్గారావు ప్రొఫెసర్ (ఈఈఈ), జేఎన్‌టీయూహెచ్ ఉన్నత స్థాయి సభ్యులతో కూడిన కమిటీని నియమించింది. ఈ కమిటీ రెండు వారాల్లోగా సమగ్ర నివేదికను సాంకేతిక విద్య కమిషనర్‌కు సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. కమిటీ పనులకు అవసరమైన అన్ని విధాల సహకారం అందించాలని జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్‌ను కూడా కోరింది. మధిరలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకుంటున్న ఈ వరుస చర్యలు నియోజకవర్గ విద్యార్థుల ఉన్నత విద్యా కలను సాకారం చేసే దిశగా కీలక మైలురాయిగా నిలవనున్నాయి. కళాశాల ఏర్పాటు పూర్తయితే మధిరతో పాటు పరిసర ప్రాంతాల వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందుబాటులోకి రావడంతో పాటు, మధిర విద్యా కేంద్రంగా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఏర్పడనుంది.

### కళాశాలను సందర్శించిన ఉన్నత స్థాయి కమిటీ

మధిరలో ఏర్పాటు కానున్న జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు సంబంధించి జేఎన్‌టీయూ అధికార బృందం శనివారం మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించింది. కళాశాలలో అందుబాటులో ఉన్న మౌలిక వసతులను పరిశీలించింది. ఎస్‌బీటీఈటీ కార్యదర్శి పుల్లయ్య, (జేఎన్‌టీయూ) మందని ప్రిన్సిపాల్ డా. విష్ణు వర్ధన్, జేఎన్‌టీయూ సభ్యులు, మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె. సాంబయ్య, జనరల్ హెడ్ వినోద్ కుమార్ కళాశాలలోని తరగతి గదులు, ప్రయోగశాలలు, ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతులను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరం నుంచే మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో బీటెక్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. శాశ్వత భవనాల నిర్మాణం పూర్తయ్యే వరకు పాలిటెక్నిక్ కళాశాలలోనే తాత్కాలికంగా ఇంజనీరింగ్ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

### కాంగ్రెస్ నాయకుల హర్షం

ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కర్నాటి సూరం, శెట్టి కిషోర్, షేక్ జహంగీర్ జేఎన్‌టీయూ అధికారులను కలిసి మధిరలో ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధికి అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందుబాటులోకి రావడం మధిర నియోజకవర్గ అభివృద్ధిలో ఒక చారిత్రాత్మక ముందడుగు అని వారు పేర్కొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యమే ప్రాణం తీసిందా..?

**భద్రాచలం, జులై 25 (ప్రభాతవార్త):** భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ సమీపంలోని ఓ ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాల్వంచ మండలం దంతెలబోరు గ్రామ గిరిజన మహిళా సర్పంచ్ వెంకటరమణ మృతి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే శుక్రవారం అర్ధరాత్రి ఆమె ప్రాణాలు కోల్పోయారని మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు, సీపీఐ నాయకులు ఆరోపిస్తూ ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. అనారోగ్యంతో చికిత్స కోసం ఆసుపత్రిలో చేరిన వెంకటరమణ చికిత్స పొందుతుండగానే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే ఆమె మరణించిన విషయాన్ని వెంటనే వెల్లడించకుండా, పరిస్థితి విషమంగా ఉందని చెప్పి మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తరలిస్తున్నామని ఆసుపత్రి వర్గాలు తెలిపినట్లు బంధువులు ఆరోపించారు. అప్పటికే ఆమె మృతి చెందినప్పటికీ, నిజాన్ని దాచిపెట్టారని, జరిగిన ఘటనపై స్పష్టమైన వివరణ ఇవ్వకుండా తమతో నిర్లక్ష్యంగా, రెచ్చగొట్టే విధంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ మృతి వార్త సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో దంతెలబోరు గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు ఆసుపత్రికి చేరుకున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఆసుపత్రి వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించారు. మృతురాలి భర్త, కుటుంబ సభ్యులు, బంధువులు చికిత్స అందించిన వైద్యుడు బయటకు వచ్చి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. ఆసుపత్రి యాజమాన్యం స్పందించక పోవడంతో ఆగ్రహానికి గురైన మృతురాలి భర్త ఆసుపత్రి రిసెప్షన్ కౌంటర్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించే ప్రయత్నం చేశారు. అక్కడే విధుల్లో ఉన్న పోలీసులు వెంటనే అప్రమత్తమై మంటలను అదుపులోకి తీసుకురావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. మరోవైపు, ఈ ఘటనపై ఆసుపత్రి యాజమాన్యం మధ్యవర్తుల ద్వారా రాజీ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే వైద్యుల నిర్లక్ష్యంపై వచ్చిన ఆరోపణలపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ వెలువడలేదు. ఇదిలా ఉండగా, ప్రజాసంఘాలు, సీపీఐ నాయకులు, కార్యకర్తలు ఆసుపత్రి వద్ద ఆందోళన కొనసాగించారు. ఈ ఘటనపై నిష్పక్షపాత, న్యాయమైన విచారణ చేపట్టి, వైద్యుల నిర్లక్ష్యం నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భద్రాచలం మాజీ శాసనసభ్యులు పోదెం వీరయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కిషోర్ శివరాం నాయక్ డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గుత్తేదారుగా... వైద్య విధానాధికారి..!!

మొదటిపేజీ తరువాయి

ఏ పని ఎవరికి ఇవ్వాలి, ఏ కాంట్రాక్టర్‌కు అవకాశం కల్పించాలి, బిల్లులు ఎప్పుడు క్లియర్ చేయాలి వంటి అంశాల్లో కూడా ఆయన మాటే తుది నిర్ణయంగా మారిందని ఆరోపణలు ఉన్నాయి. దీంతో అధికారిక వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమై, ఒక వ్యక్తి ఆధిపత్యం పెరిగిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వైద్యుడిగా వేతనం... గుత్తేదారుగా కమిషన్లు ప్రభుత్వం నుంచి వైద్యుడిగా ప్రతి నెలా జీతభత్యాలు అందుకుంటున్నప్పటికీ, అభివృద్ధి పనుల పేరుతో కాంట్రాక్టర్ల నుంచి శాతం ప్రాతిపదికన కమిషన్లు వసూలు చేస్తున్నారనే ప్రచారం బలంగా సాగుతోంది. పనుల అంచనాలు పెంచడం, నాణ్యతపై రాజీ పడడం, బిల్లుల చెల్లింపుల్లో ఆలస్యం చేసి ఒత్తిడి తేవడం ద్వారా భారీ మొత్తాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారాన్ని ఆర్థిక వనరుగా మలుచుకున్నారనే అభిప్రాయం వైద్యశాఖ వర్గాల్లో వ్యక్తమవుతోంది. పలు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది నుంచి నెలవారీ మామూళ్లు..? ప్రభుత్వ ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది నియామకాలు, కొనసాగింపు, విధుల కేటాయింపు వంటి అంశాల్లో కూడా ఈ అధికారి ప్రభావం ఉందని చెబుతున్నారు. ఉద్యోగం కొనసాగాలంటే నెలనెలా నిర్దిష్ట మొత్తాన్ని చెల్లించాల్సిందేనని కొందరు సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. చెల్లింపులు నిలిపేస్తే విధుల్లో ఇబ్బందులు, బదిలీలు లేదా ఒత్తిళ్లు ఎదుర్కోవాల్సి వస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం కారణంగా సిబ్బందిలో తీవ్ర అసంతృప్తి నెలకొన్నట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధుల ముందు సౌమ్యుడిగా బయటకు మాత్రం అత్యంత వినయంగా, క్రమశిక్షణతో పనిచేసే అధికారిగా ఉన్నతాధికారుల వద్ద మంచి పేరు సంపాదించుకున్న ఈ అధికారి, తెరవెనుక మాత్రం తన అనుచరుల ద్వారా మొత్తం వ్యవస్థను నియంత్రిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. పై అధికారులకు విధేయుడిగా కనిపిస్తూ, కింది స్థాయి ఉద్యోగులపై తన ప్రభావాన్ని ప్రదర్శిస్తూ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అందుకే ఆయనపై ఎన్నో ఫిర్యాదులు వచ్చినా అవి ముందుకు సాగడం లేదని శాఖలో చర్చ జరుగుతోందని సమాచారం. తెర వెనుక ఖీనా సామిఖిలా బాబు స్కెచ్‌లుతన పేరు నేరుగా బయటకు రాకుండా మధ్యవర్తులను వినియోగిస్తూ ప్రతి వ్యవహారాన్ని చాకచక్యంగా నడిపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కాంట్రాక్టర్లు, ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలు, ఆసుపత్రి సిబ్బంది మధ్య సమన్వయం పేరుతో అన్ని వ్యవహారాలు తన అనుచరుల ద్వారా నిర్వహిస్తూ, తెరవెనుక నుంచే మొత్తం వ్యవస్థను నియంత్రిస్తున్నారని చెబుతున్నారు. అవసరమైన చోట ఒత్తిళ్లు, అవసరమైన చోట హామీలు ఇస్తూ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. విజిలెన్స్ దర్యాప్తు చేయించాలి.... జిల్లాలో వైద్య విధాన శాఖలో వస్తున్న పలు రకాల ఆరోపణలపైన విజిలెన్స్ దర్యాప్తుల చేపిస్తే అసలు విషయాలు తేట తెల్లం అవుతాయని సంబంధిత వైద్య ఉన్నతాధికారులే వాపోతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన కేంద్రాలుగా ఉండాల్సి ఉండగా, కొందరు అధికారుల వ్యక్తిగత ప్రయోజనాల వేదికలుగా మారుతున్నాయనే ఆరోపణలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఆరోపణలపై ప్రభుత్వం, విజిలెన్స్ లేదా సంబంధిత ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయాలని ప్రజలు, వైద్యశాఖ వర్గాలు కోరుతున్నారు.

# అడవులు కాపాడే తీరు ఇదేనా...?

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 25 :** అడవులు కాపాడటం అంటే అడ్డగోలుగా అధికారులే దగ్గరుండి రిజర్వ్ ఫారెస్ట్ లో విధ్వంసం సృష్టించటం అనే నినాదాన్ని అటవీశాఖ గట్టిగా ప్రచారం చేసుకుంటున్నారు. ఇసుక రీచ్ ల కోసం తమ అధికారాలన్నీ తాకట్టు పెట్టి అడవుల్లో అలజడి సృష్టిస్తూ కొందరు అటవీ సిబ్బంది తమ జేబులు నింపుకుంటున్నారు. అశ్వాపురం మండలం పరిధిలోని మనుబోతులగూడెం గిరిజన గ్రామంలో ఇటీవల పోడు భూముల్లో మొక్కలు నాటడం కోసం అటవీశాఖ ప్రయత్నించిన సందర్భంగా చెలరేగిన గొడవలో ఆదివాసీలు, అటవీ సిబ్బంది గాయాలపాలైన సంగతి అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా అడవులు కాపాడటం కోసం విధులు నిర్వహిస్తున్న తమపై దాడులు చేయటం దారుణమైన సంఘటన అంటూ అటవీశాఖ మూకుమ్మడిగా ఆ గొడవ ను ఖండించాయి. 300 ఎకరాలు పోడు కొడుతుంటే బొమ్మలు మాదిరి ప్రేక్షక పాత్ర వహించి స్వాధీనం చేసుకుంటామంటే తిరుగుబాటు జరగడం. తమ విధులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నాం అంటూనే ఇసుక రీచ్ ల కోసం అడవులను అడ్డగోలుగా నరుకుతూ, గుట్టలు గుల్ల చేస్తుంటే నోరెందుకు మెదపడం లేదు అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పచ్చని అడవుల్లో ఎర్ర తివాచీ పరిచి రిజర్వ్ ఫారెస్ట్ ను ఇసుక రీచ్ లకు తాకట్టు పెట్టడం అడవులను సంరక్షించినట్లు అవుతుందా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండ్రాజుల గుట్ట ఇసుక లారీల నిత్య దందాలో ఇప్పటికే 50 శాతం కనుమరుగయ్యే పరిస్థితి దాపురించింది. ఇదే రీతిన అటవీ దారిలో ఇసుక లారీల కు దారులు వేసి లారీకి రూ 100 సెస్ వసూలు చేస్తున్న అటవీశాఖ కుదిరితే రైజింగ్ కాంట్రాక్టర్ల లంచాలకు రిజర్వ్ ఫారెస్ట్ పూర్తిగా ధారాదత్తం చేయటానికి ఏమాత్రం వెనకాడరని జరుగుతున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. గతంలో మణుగూరు రిజర్వ్ ఫారెస్ట్ లో శాశ్వత దారులు ఉన్న దాఖలాలు లేనప్పటికీ పాత దారులు ఉన్నాయంటూ ఇసుక లారీలకు కోర్టు అనుమతి పొందేలా పత్రాలు సృష్టించిన స్థానిక అటవీ అధికారులు అడవుల్లో విచ్చలవిడిగా విధ్వంసం సృష్టిస్తున్న ఇసుక కాంట్రాక్టర్లపై ఏ చర్యలు తీసుకోక పోవటం ఆశ్చర్యం కలిగిస్తుంది. అడవులు ఆనవాళ్లు లేకుండా పోతున్నాయి అని ఏ మాత్రం సోయి ఉన్న అడవుల్లో జరుగుతున్న అక్రమాలపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.



# రామనామంతో వరుణదేవుడికి వేడుక!

- రామాత్మక వరుణయాగంతో వర్షాల కోసం ప్రత్యేక ప్రార్థనలు
- రాష్ట్రం సస్యశ్యామలం కావాలని భద్రాద్రిలో మహాయాగం
- జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన భద్రాచలం
- ఆషాఢ ఏకాదశి వేళ ఆధ్యాత్మిక వైభవం
- పంటలు పుష్కలంగా పండాలని పూర్ణాహుతి
- భారీగా తరలివచ్చిన భక్తజనం..
- కనులపండువగా రామయ్య దర్శనం



**భద్రాచలం కల్చరల్, (ప్రభాతవార్త):** రామనామంతో వరుణదేవుడికి వేడు కరాష్ట్రం సస్యశ్యామలం కావాలని శ్రీరామాత్మక వరుణయాగం ఆషాఢ శుద్ధ ఏకాదశి సందర్భంగా భద్రాచలంలో వైభవంగా నిర్వహభద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఆషాఢ శుద్ధ ఏకాదశి సందర్భంగా శనివారం శ్రీరామాత్మక వరుణ యాగం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్ఛరణల మధ్య యాగాన్ని ఘనంగా నిర్వహించారు. రామయ్య అనుగ్రహం తో రాష్ట్రంలో, దేశంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పంటలు బాగా పండాలని, భూమాత సస్యశ్యామలంగా విరాజిల్లాలని సంకల్పిస్తూ ప్రత్యేక హోమాలు, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి విశేష పూజలు, అర్చనలు జరిపి సమస్త ప్రజలకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, శాంతి, సుభిక్షం కలగాలని అర్చకులు ప్రత్యేక మంత్రోచ్ఛరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్‌రావు దంపతులు, ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా వరుస సెలవులు కావడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు భద్రాచలానికి తరలివచ్చారు. జై శ్రీరామ్ నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగగా, గౌతమీ గోదావరి తీరం భక్తుల రద్దీతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఒకవైపు ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నప్పటికీ, మరోవైపు భారీ క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉన్న భక్తులు ఎలాంటి అసౌకర్యాన్ని లెక్కచేయకుండా సీతారాముల దివ్యదర్శనం చేసుకుని పరవశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేసి సేవలను సమర్థంగా నిర్వహించారు

# ఐటీసీ మిషన్ సుహేత్రకాల్ సేవలు అభినందనీయం

నరసాపురం పిహెచ్‌సిలో వైద్య పరికరాలు బ్లాక్‌ను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే ఐటీడీఏ పీవో రాహుల్

దుమ్ముగూడెం ప్రభాతవార్త :





నరసాపురం పీహెచ్‌సీలో ఐటీసీ మిషన్ సునేహ్రాకల్ ఆధ్వర్యంలో నిర్మించిన మరుగుదొడ్ల బ్లాక్ వైద్య పరికరాలను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఐటీడీఏ పీవో రాహుల్ శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఐ టి సి మిషన్ ఎమ్మెస్ కే ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలకు చేస్తున్న సేవలు మరువలేనివని అన్నారు పి హెచ్ సి లలో వైద్య పరికరాలు మరుగుదొడ్లు నిర్మించడం అభినందనీయమని ఆయన తెలిపారు ప్రభుత్వ వైద్యశాలలలో కార్పొరేట్ స్థాయిలో గిరిజనులకు వైద్య సేవలు అందించడానికి పీ హెచ్ సీ కి వచ్చే రోగులకు అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించే విధంగా మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలలో ఉన్న ్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కావలసిన పరికరాలు రోగులకు పూర్తిస్థాయి సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం జరుగుతుందని దానికి తోడుగా ఐటిసి ఎం ఎస్ కె చేస్తున్న సేవలు ప్రజలకు గుర్తుండిపోతాయి అన్నారు అలాగే గిరిజన ప్రాంతాలలో పనిచేసే వైద్య సిబ్బందికి ప్రత్యేకంగా గుర్తించి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు మారుమూల ప్రాంత పి హెచ్ సి లలో పనిచేసే వైద్య సిబ్బంది గిరిజన గ్రామాలలో వైరల్ ఫీవర్స్ వర్షాకాలంలో ప్రబలే అవకాశం ఉన్నందున సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని 24 గంటలు గిరిజనులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని అన్నారు అనంతరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ మాట్లాడుతూ మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసించే గిరిజన కుటుంబాల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వంతో పాటు వైద్య సిబ్బంది కూడా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని వారికి వైద్య సేవలు అందిస్తున్నారని, పీ హెచ్ సి లలో రోగులకు వైద్య సేవలతో పాటు పీహెచ్సీ కి వచ్చే ప్రజలకు మరియు రోగులకు సౌకర్యవంతంగా ఉండేలా ఐటీసీ మిషన్ సున్నేహరకల్ సంస్థ ఏజెన్సీ ప్రాంతాల్లో విద్య ఆరోగ్యం పారిశుద్ధం మరియు సమగ్ర కమ్యూనిటీ అభివృద్ధి రంగాల్లో సేవలందించడం ఎంతో ప్రశంసనీయమని, గిరిజన ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో ఇటువంటి మౌలిక సదుపాయాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నరసాపురం సర్పంచ్ కనక రత్నం డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీధర్ పీహెచ్‌సీ వైద్యాధికారి డా శరత్ ఐటీసీ మిషన్ సునేహ్రాకల్ ప్రాజెక్ట్ మేనేజర్ జయప్రకాశ్ ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ గీత ప్రవల్లిక హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఇండియ సంస్థ ప్రతినిధులు వైద్య సిబ్బంది ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నరసాపురం హైస్కూల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే ,ఐటీడీఏ పీవో



దుమ్ముగూడెం ప్రభాతవార్త :

భద్రాచలం శాసనసభ సభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు భద్రాచలం ఐ.టి.డి.ఏ. ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ శనివారం నాడు నరసాపురం గ్రామంలోని సూది రెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం సందర్శించారు పాఠశాలలో మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు పాఠశాలలో త్రాగునీటి కొరత అధికంగా ఉందని ప్రతినెల నాలుగువేల రూపాయలు ఖర్చు పెడుతున్నామని గ్రామంలోని మిషన్ భగీరథ గ్రిడ్ నుండి డైరెక్ట్‌గా పాఠశాలకు కనెక్షన్ ఇప్పించాలని అలాగే మంచినీటి బోర్ ని కూడా పాఠశాలలో ఏర్పాటు చేయాలని ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి



శ్రీనివాసరావు ఎమ్మెల్యే పిఓ దృష్టికి తీసుకువెళ్లారు సమ స్యల పట్ల ఎమ్మెల్యే సాను కూలంగా స్పందించారు అనంతరం పాఠ శాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పూజారి రత్నకుమారి ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు పాఠశాలకు విచ్చేసిన భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ రాహుల్ లకు పూల గుచ్చాలు అందించి ఘనంగా శాలువాలతో సత్కరించి సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు

# రామనామంతో వరుణదేవుడికి వేడుక

- రామాత్మక వరుణయాగంతో వర్షాల కోసం ప్రత్యేక ప్రార్థనలు
- రాష్ట్రం సస్యశ్యామలం కావాలని భద్రాద్రిలో మహాయాగం
- జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన భద్రాచలం
- ఆషాఢ ఏకాదశి వేళ ఆధ్యాత్మిక వైభవం
- పంటలు పుష్కలంగా పండాలని పూర్ణాహుతి
- భారీగా తరలివచ్చిన భక్తజనం
- కనులపండువగా రామయ్య దర్శనంవర్ష కటాక్షం కోసం
- శ్రీ సీతారాముల సన్నిధిలో వరుణయాగం





భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త:

రామనామంతో వరుణదేవుడికి వేడురాష్ట్రం సస్యశ్యామలం కావాలని శ్రీరామాత్మక వరుణయాగంఆషాఢ శుద్ధ ఏకాదశి సందర్భంగా భద్రాచలంలో వైభవంగా నిర్వహభద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఆషాఢ శుద్ధ ఏకాదశి సందర్భంగా శనివారం శ్రీరామాత్మక వరుణయాగం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్చరణల మధ్య యాగాన్ని ఘనంగా నిర్వహించారు. రామయ్య అనుగ్రహంతో రాష్ట్రంలో, దేశంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పంటలు బాగా పండాలని, భూమాత సస్యశ్యామలంగా విరాజిల్లాలని సంకల్పిస్తూ ప్రత్యేక హోమాలు, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి విశేష పూజలు, అర్చనలు జరిపి సమస్త ప్రజలకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, శాంతి, సుభిక్షం కలగాలని అర్చకులు ప్రత్యేక మంత్రోచ్చరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్‌రావు దంపతులు, ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా వరుస సెలవులు కావడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు భద్రాచలానికి తరలివచ్చారు. ఖిజై శ్రీరామ్ఖి నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగగా, గౌతమీ గోదావరి తీరం భక్తుల రద్దీతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఒకవైపు ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నప్పటికీ, మరోవైపు భారీ క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉన్న భక్తులు ఎలాంటి అసౌకర్యాన్ని లెక్కచేయకుండా సీతారాముల దివ్యదర్శనం చేసుకుని పరవశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేసి సేవలను సమర్థంగా నిర్వహించారు




## సామాజిక మరుగుదొడ్లకు శంకుస్థాపన

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణలో పారిశుధ్య పనుల్లో భాగంగా సామాజిక మరుగుదొడ్ల నిర్మాణానికి శనివారం స్థానిక సర్పంచ్ బాదం వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో జమలారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించి, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పున్నారెడ్డి , పాలకవర్గ సభ్యులు, ఏపీవో, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పోషకాహారంతో ఆరోగ్యవంతమైన భవిష్యత్తు

**-ఎంపీడీవో జమలారెడ్డి**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న 3 నుండి 6 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు అందించే తొలిముద్ద ఉదయం అల్పాహార కార్యక్రమాన్ని శనివారం లక్ష్మీపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో జమలారెడ్డి , స్థానిక సర్పంచ్ బాదం వెంకటేశ్వర రెడ్డి ఉప సర్పంచ్ యారం పున్నారెడ్డి లు హాజరయ్యారు. చిన్నారులకు స్వయంగా అల్పాహారం వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద పిల్లలెవరూ పస్తులతో పాఠశాలకు రాకూడదనే సంకల్పంతో ఈ పథకాన్ని తీసుకొచ్చామన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం చిన్నారులకు ఉదయం నుండే పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారం అందించి ఆకలిని తీర్చడ మే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించాలని అన్నారు. ఈ అల్పాహారంలో రోజువారీ మెనూలో సిరిధాన్యాలు, పాలు, గుడ్డు వంటి పోషక పదార్థాలను చేర్చి పిల్లల ఎదుగుదలను మెరుగు పరచడంతో పాటు రుచికరమైన అల్పాహారం వల్ల అంగన్వాడీలకు చిన్నారుల హాజరు శాతం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మండలంలో భక్తిశ్రద్ధలతో తొలిఏకాదశి పూజలు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**తొలి ఏకాదశి సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని పలు దేవాలయాల్లో శనివారం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ఆత్మరామచంద్ర స్వామి వారి దేవాలయం శ్రీ ముత్యాలమ్మవారి దేవాలయం నడికుడి గ్రామం వద్ద కాళికాదేవి ఆలయం నరసాపురంలోని ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు సీతారాంపురం లో తొలి ఏకాదశి సందర్భం గా విష్ణు సహస్ర పారాయణం నూతనంగా నిర్మించిన చతుర్భుజ సీతారామచంద్రస్వామి ఆలయంలోస్వామివారికి తిరుమంజనం కార్యక్రమము అలంకరణ తులసిపత్ర పూజ విష్ణు సహస్రనామ పారాయణం తదితర కార్యక్రమాలను శాస్త్ర యుక్తంగా వేద పండితుడు రాఘవ శర్మ నిర్వహించారు అనంతరం తీర్థప్రసాదాలు భక్తులకు అందచేశారు ఈ కార్యక్రమంలో సీతారాంపురం గ్రామస్థులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో క్రాప పూర్ణచంద్రయ్య దంపతులు శివరామకృష్ణ దంపతులు కొడాలి లోకేష్ దంపతులు గ్రామస్తులు పాల్గొన్నారు






# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ

## పంటల పరిశీలన చేపట్టిన వ్యవసాయ అధికారులు

**ములకలపల్లి, జూలై 25 ప్రభాతవార్త :**

ములకలపల్లి మండలంలోని మూకమామిడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా శనివారం రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అశ్వారావుపేట డివిజన్ వ్యవసాయ సంచాలకులు రవికుమార్ మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయాన్ని చేపట్టే రైతులు కనీసం మూడు సంవత్సరాల పాటు ఎకరం విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించి నాణ్యమైన పంట ఉత్పత్తులను సాధించాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి బి. అరుణ్‌బాబు



మాట్లాడుతూ మట్టి నమూనాలను శాస్త్రీయంగా ఎలా సేకరించాలో రైతులకు వివరించి, ప్రతి రైతు తప్పనిసరిగా మట్టి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కేవీకే కోఆర్డినేటర్ భరత్ మాట్లాడుతూ ఎల్‌నీనో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున తక్కువ కాలంలో పండే, తక్కువ నీరు అవసరమయ్యే కంది, పెసర, మినుములు వంటి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఏఈవో రాహుల్ మాట్లాడుతూ రైతు బీమా పునరుద్ధరణ కోసం పట్టా భూమి పత్రాలు, రైతు ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు ప్రతులు, నామినేషన్ ఫారంతో పాటు సమర్పించాలని కోరారు. మూకమామిడి సర్పంచ్ కోర్స ఆదిలక్ష్మి మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వ్యవసాయ అధికారులు పత్తి, మొక్కజొన్న, ఆయిల్‌పామ్ పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంటల్లో కనిపించే పురుగు, తెగుళ్ల నివారణకు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రాహుల్, రమేష్ తదితరులు, రైతులు పాల్గొన్నారు.

## సర్ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు చురుకుగా పనిచేయాలి

### కొత్వాల. శ్రీనివాసరావు

**పాల్వంచ, జూలై 25, ప్రభాత వార్త:**



ఓటర్ జాబితా సవరణ (సర్) కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా పనిచేసి పార్టీకి చెందిన ప్రతి ఓటరును నమోదు చేయించాలని పీసీసీ కోఆర్డినేటర్, కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జి మాసనపల్లి లింగోజీ, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1, 2, 6, 7, 9, 43, 46 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన సర్ హెల్ప్‌డెస్క్‌లను వారు కార్పొరేటర్లు, పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ఏలు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులతో మాట్లాడి సర్ ప్రక్రియ పురోగతిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సర్ ప్రక్రియకు ఆగస్టు 3 వరకు మాత్రమే గడువు ఉన్నందున కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు, అర్హులైన ప్రతి ఓటరు పేరును జాబితాలో నమోదు చేయించేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్పొరేటర్లు కాల్వ భాస్కరరావు, కొత్వాల విమలాదేవి ,సీరపు సుగుణ, డాక్టర్ బి.ఎస్.రావు, మాలంపాటి భవిత, శరపా శాంతతో పాటు కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, చల్లగుండ్ల సుజాత, చీకటి కార్తీక్, కొండం వెంకన్నగౌడ్, నూకల రంగారావు, షేక్ ఖాజామియా, బాడిస శంకర్‌రావు, గల్లు శోభన్‌బాబు, కేశబోయిన కోటేశ్వరరావు, మాలంపాటి కిరణ్, సందు ప్రభాకర్, షేక్ మదార్, షేక్ బాషా, వాలపల్లి రాంబాబు, శరపా పాపారావు, రేనాటి శ్రీను, బూసి శీను, యాటా నాని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవిద్య స్కూల్ పేరెంట్స్ డే వేడుకలు.

**పాల్వంచ, జూలై 25, ప్రభాత వార్త:**



శ్రీవిద్య స్కూల్ ఆధ్వర్యంలో లారీ అసోసియేషన్ హాల్‌లో ఆదివారం పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో విద్యార్థుల విద్యాభివృద్ధి, క్రమశిక్షణ, తల్లిదండ్రులు పిల్లల పట్ల తీసుకోవాల్సిన శ్రద్ధ, వారి బాధ్యతలపై పాఠశాల యాజమాన్యం వివరంగా అవగాహన కల్పించింది. అనంతరం తల్లిదండ్రులతో సరదా ఆటలు, చిన్నచిన్న వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. హాజరైన అందరికీ టీ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ప్రణవ్ కృష్ణ మాట్లాడుతూ, పిల్లల సమగ్ర వికాసంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. శ్రీవిద్య స్కూల్స్ చైర్మన్ ఎం.వి.చౌదరి, సీఈఓ చైతన్య, ప్రిన్సిపల్ స్వప్న, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన జనరల్ మేనేజర్లకు ఘన సన్మానం

**రుద్రంపూర్, జూలై 25 ప్రభాతవార్త:**



ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న సింగరేణి జీఎం (పర్సనల్/ఐఆర్‌పీఎం) కవితా నాయుడు, జీఎం (ఈ!!ఎం), సెంట్రల్ వర్క్‌షాప్ దామోదరరావులకు కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలేం రాజు ఆధ్వర్యంలో శనివారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో షాలేం రాజు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి ఇద్దరు అధికారులను సత్కరించారు. అనంతరం వారి సుదీర్ఘ సేవలను కొనియాడుతూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కవితా నాయుడు, దామోదరరావు సుమారు 37 సంవత్సరాల పాటు సింగరేణి అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం, సమర్థవంతమైన పరిపాలనకు విశేష కృషి చేశారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో వారి నిబద్ధత, క్రమశిక్షణ, అంకితభావం సంస్థకు ఆదర్శంగా నిలిచాయని, వారి సేవలు సింగరేణి చరిత్రలో చిరస్మరణీయంగా నిలుస్తాయని అన్నారు. పదవీ విరమణ అనంతరం వారు ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షి ంచారు. సన్మానితులు మాట్లాడుతూ... సింగరేణిలో సేవలందించే అవకాశం లభించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని, తమ విధి నిర్వహణలో సహకరించిన యాజమాన్యం, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణిలో గడిపిన అనుభవాలు జీవితాంతం మరపురానివిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వో టు జీఎం ఎం. గోవిందరావు, వికెసీఎం ప్రాజెక్టు ఆఫీసర్ ఎంవీ నరసింహారావు, ఏరియా ఇంజనీర్ వి. రామకృష్ణ, ఏజీఎం (ఫైనాన్స్) బిబత్స, డీజీఎం (ఐఈడీ) యోహాన్, సీఎంఓఏఐ జనరల్ సెక్రటరీ ఉపేందర్, వివిధ విభాగాల హెచ్‌వోడీలు, అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు జనరల్ మేనేజర్లకు శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు

### ఆటో డ్రైవర్లు, కార్మికులకు ఖాకీ చొక్కాలు పంపిణీ

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 25:**



వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మలోతు రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మాలోతు మంగీలాల్ నాయక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలోని పేదల సంక్షేమం, అభివృద్ధికి రాందాస్ నాయక్ కృషి చేస్తున్నారని అన్నారు. నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రజా జీవితంలో కొనసాగాలని నేతలు ఆకాంక్షి ంచారు. ప్రధాన రహదారిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా చంద్రుగొండ, పాపకొల్లు క్రాస్ రోడ్డు, ఆటో స్టాండ్ల వద్ద ఆటో డ్రైవర్లకు, గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. నాయకులు మల్లెల నాగేశ్వరరావు, దుద్దుకూరి మధుసూదన్ రావు, ఆర్కే నాయుడు, చౌడం నరసింహారావు, సర్పంచులు కొర్సా రమేష్, బానోతు సుమలత, భూక్య చంద్రబాబు, బానోతు కృష్ణ, బోడ భీమారావు, మహిళ అధ్యక్షురాలు గుగులోత్ సునీత, రామిశెట్టి రాంబాబు, లచ్చు నాయక్, లేళ్ళ గోపాలరెడ్డి, పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ, మంద బాబు, మెంతుల కృష్ణ, రామిశెట్టి నాగేశ్వరరావు పలువురు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## త్రివేణి పాఠశాలలో ఘనంగా పేరెంట్స్ డే వేడుకలు

**పాల్వంచ, జూలై 24, ప్రభాత వార్త:**

పట్టణంలోని దమ్మపేట సెంటర్‌లో ఉన్న త్రివేణి పాఠశాలలో శనివారం పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీ ప్రైమరీ విభాగం ఉపాధ్యాయులు తరగతి గదులను ఆకర్షణీయంగా అలంకరించి, పాఠశాలకు విచ్చేసిన తల్లిదండ్రులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థుల అభ్యాసం, వారి వ్యక్తిత్వ వికాసం, పిల్లల పట్ల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన శ్రద్ధ, ఇంటి వద్ద అనుసరించాల్సిన పద్ధతులు తదితర అంశాలపై ఉపాధ్యాయులు వివరంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు తేనేటి విందు ఏర్పాటు చేసి, వారితో సరదా క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు, సీఆర్వో విద్యార్థులు, తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి పాఠశాలతల్లిదండ్రుల సమన్వయం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్, కిడ్స్ ఇన్‌చార్జి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.



# పోలీస్ అక్కగా ప్రతి విద్యార్థికి భరోసా కల్పించాలి

**మహిళా, బాలికల భద్రతే లక్ష్యం**

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**మహిళా పోలీసులకు ప్రత్యేక అవగాహన..**

**విద్యాసంస్థలతో నిరంతర అనుసంధానానికి ఆదేశం**

కొత్తగూడెం క్రైమ్, జూలై 25 ప్రభాతవార్త:

జిల్లాలో మహిళలు, బాలికల భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు చేపడుతున్న "పోలీస్ అక్క" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ మహిళా పోలీసు సిబ్బందికి సూచించారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన సమావేశంలో ఆయన మహిళా కానిస్టేబుళ్లకు కార్యక్రమం విధులు, బాధ్యతలపై




దిశానిర్దేశం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నియమితులైన మహిళా పోలీస్ కానిస్టేబుళ్లు "పోలీస్ అక్క"గా పాఠశాలలు, కళాశాలలను క్రమం తప్పకుండా సందర్శించి విద్యార్థులతో స్నేహపూర్వకంగా మమేకమవాలని ఎస్పీ సూచించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వారు నిర్భయంగా పోలీసులను సంప్రదించేలా విశ్వాసాన్ని పెంపొందించాల్సిన బాధ్యత మహిళా పోలీసులదేనని పేర్కొన్నారు. విద్యార్థులకు మహిళల భద్రత, బాలల హక్కుల పరిరక్షణ, సైబర్ నేరాల నివారణ, పోక్సో చట్టం, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, ర్యాగింగ్, బుల్లీయింగ్, ఈవ్ టీజింగ్, స్టాకింగ్, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా విద్యాసంస్థల్లో ఏదైనా నేరానికి సంబంధించిన సమాచారం అందిన వెంటనే సంబంధిత షీ టీమ్, ఎస్‌హెచ్‌ఓలకు సమాచారం అందించి తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకునేలా సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. విద్యాసంస్థలతో నిరంతర సంబంధాలు కొనసాగిస్తూ "పోలీస్ అక్క" కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయడంలో ప్రతి మహిళా పోలీసు కీలక పాత్ర పోషించాలని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, షీ టీమ్ ఎస్‌హెచ్‌ఓ రమాదేవితో పాటు మహిళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 11వ డివిజన్‌లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**కార్పొరేటర్ పడాల ఆకాంక్ష**

కొత్తగూడెం టౌన్, జూలై 25 ప్రభాతవార్త:

మాస్టర్ ఈ.కే. శతజయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న "గ్రామ సేవా యజ్ఞం"లో భాగంగా 11వ డివిజన్‌లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డివిజన్ కార్పొరేటర్ పడాల ఆకాంక్ష తెలిపారు. ఈ శిబిరంలో డివిజన్ ప్రజలకు అనుభవజ్ఞులైన వైద్యులచే ఆరోగ్య పరీక్షలు, ఆయుర్వేద వైద్య సలహాలు, అవసరమైన వైద్య సేవలు ఉచితంగా అందించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. డివిజన్ ప్రజలందరూ ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య సేవలను పొందాలని కార్పొరేటర్ పడాల ఆకాంక్ష విజ్ఞప్తి చేశారు. గ్రామ సేవా యజ్ఞం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆమె కోరారు.



## భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి పూజలు

జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 25:



మండలంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచే ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపి, విష్ణుమూర్తికి ప్రత్యేక అర్చనలు చేశారు. భక్తులు ఉపవాస దీక్షలు పాటిస్తూ భజనలు, హరినామ సంకీర్తనలు నిర్వహించారు. కాకర్ల గ్రామ సమీపంలోని పాలగుట్టపై కొలువుదీరి ఉన్న శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయం, పాపకొల్లులోని శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయం, జూలూరుపాడు, పడమట నర్సాపురం గ్రామాల్లోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాలతో పాటు వెంగన్నపాలెం దత్తనగర్ లోని శ్రీ షిరిడి సాయి మందిరం, గుండెపుడి గ్రామ సమీపంలోని లింగాల బోడు గుట్టపై కొలువు దీరి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, పలు ఆలయాల్లో భక్తులు దైవాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. పూజారులు ప్రత్యేకంగా ఏకాదశి మహాత్మ్యాన్ని వివరించి, ఉపవాసం యొక్క ప్రాముఖ్యతను భక్తులకు తెలియజేశారు. సాయంత్రం వేళ దీపారాధనలు, ప్రసాదాల పంపిణీ నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమన్వయంతోనే పనుల్లో వేగం, పారదర్శకత

**విద్య, వైద్యం, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

**ప్రతీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషిచేద్దాం**

**సమీక్షసమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం, జూలై 25 ప్రభాతవార్త:

వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి పనుల్లో వేగం సాధ్యమవుతుందని కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సూచించారు. కొత్తగూడెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం మున్సిపల్ కార్పొరేషన్, విద్యుత్, నీటి పారుదల, విద్య, వైద్య, వ్యవసాయ, రెవిన్యూ, రోడ్లుభవనాలు,



పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో ఆయన సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని, విద్య, వైద్యం, పారిశుధ్యం తదితర ప్రజా సమస్యలను అధికారులతో ఆయన క్షుణ్ణంగా చర్చించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. ప్రభుత్వ శాఖల మధ్య సరైన సమన్వయం లేకపోతే పనుల్లో జాప్యం జరిగి సాధారణ ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా పారిశుధ్య లోపం లేకుండా చూడాలని, తాగునీరు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షి ంచాలని ఆదేశించారు. ప్రజలకు అత్యంత కీలకమైన విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వ బడులు, ఆసుపత్రుల్లో సౌకర్యాలను మెరుగుపరచాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి, వాటి శాశ్వత పరిష్కారానికి అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలని, ప్రజా సమస్యల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కమిషనర్ సుజాత, వివిధ శాఖల అధికారులు జి రంగ స్వామి, నందయ్య, మధుకర్, శ్రీకాంత్, రాజశేఖర్, నాగేంద్ర, శివలాల్, శ్రీనివాస్, విద్యానగర్ ఉప సర్పంచి వాసిరెడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా తొలి ఏకాదశి

**భక్తులతో కిటకిటలాడిన శ్రీ విజయ విఘ్నేశ్వరస్వామి ఆలయం**

కొత్తగూడెం టౌన్, జూలై 25 ప్రభాతవార్త:



తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కొత్తగూడెం పట్టణంలోని శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించగా, అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. తొలి ఏకాదశి సందర్భంగా ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మావతి స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి ఎన్. రజని కుమారి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, దేవస్థాన సిబ్బంది భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు.



## విద్యార్థుల ఐక్య పోరాట ఫలితమే ధర్మేంద్ర ప్రధాన రాజీనామా

**విద్యార్థుల సుదీర్ఘ పోరాటానికి దిగొచ్చిన ప్రభుత్వం**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

కొత్తగూడెం టౌన్, జూలై 25 ప్రభాతవార్త:

నీట్, సీబీఎస్ఈ పరీక్షా పేపర్ల లీకేజీలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థుల ఐక్య పోరాట విజయమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. శనివారం ఆయన ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 49 రోజులుగా విద్యార్థులు



నిర్వహించిన మిలిటెంట్ పోరాటాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి పేపర్ లీకేజీ సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, రాజీనామా చేసిన ధర్మేంద్ర ప్రధాన్‌కు మరొక శాఖను కేటాయించవద్దని డిమాండ్ చేశారు. దేశంలో విద్యావ్యవస్థను సమగ్రంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని, దీనిపై పార్లమెంటులో సుదీర్ఘ చర్చ జరగాలని ఆకాంక్షి ంచారు. నీట్ పేపర్ లీకేజీ సంఘటనల వల్ల తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు తక్షణమే రూ. కోటి చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అలాగే విద్యా రక్షణ కోసం, తమ హక్కుల కోసం ఆందోళనలు చేపట్టిన విద్యార్థులపై పోలీసులు బనాయించిన అక్రమ కేసులన్నింటినీ కేంద్ర ప్రభుత్వం భేషరతుగా ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# పట్టు పరిశ్రమ విస్తీర్ణాన్ని పెంచాలి

**జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్**

**నాణ్యమైన పట్టు ఉత్పత్తికి చర్యలు చేపట్టాలి**

**నా పట్టు నా అభిమానం కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి సంప్రదింపు సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

ప్రభాతవార్త కలెక్టరేట్ జులై 25

జిల్లాలో పట్టు పరిశ్రమ విస్తీర్ణం పెంచడానికి చర్యలు తీసుకోవాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన నా పట్టు.. నా అభిమానం 2.0 జిల్లాస్థాయి భాగస్వాముల సంప్రదింపుల సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. కేంద్ర వస్త్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర పట్టు బోర్డు బెంగళూరు, మరియు తెలంగాణ రాష్ట్ర పట్టు పరిశ్రమల శాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ పట్టు పరిశ్రమ రైతులతో ఎన్ని ఎకరాలు చేస్తున్నది, ఎంతకాలం చేస్తున్నది, ఖర్చు, నీటి వినియోగం, రాబడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం 150 ఎకరాల్లో పట్టు పరిశ్రమ ఉందని, ఈ విస్తీర్ణాన్ని 1000 ఎకరాలకు పెంచే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అధికారులు సమర్థవంతంగా పనిచేసి, రైతులకు పట్టు పరిశ్రమపై అవగాహన కల్పించి, జిల్లాకు క్లస్టర్ హోదా సాధించాలన్నారు. కేంద్ర పట్టు బోర్డు అభివృద్ధి చేసిన ఆధునిక సాంకేతికతలను ప్రతి రైతు తప్పనిసరిగా ఆచరణలో తీసుకువచ్చి ఉత్పత్తి నిర్వాహక సాధించాలని సూచించారు. తెలంగాణలో పట్టు పరిశ్రమ అభివృద్ధిలో ఖమ్మం జిల్లా అగ్రగామిగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. పట్టు పరిశ్రమకు నీటి వినియోగం చాలా తక్కువ అని, రిస్క్ కూడా తక్కువనీ, రాబడి ఎక్కువగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. అనుభవజ్ఞులైన రైతులు, ఇతర రైతులకు అవగాహన కల్పించి, చైతన్యం తేవాలన్నారు. సబ్సిడీ పెంపు విషయమై ప్రభుత్వానికి ఫీడ్ బ్యాక్ సమర్పిస్తామని, ప్రస్తుతానికి సబ్సిడీతో పాటు లబ్ధిదారులు కొంత భాగస్వామ్యం చేసుకోవాలని తెలియజేశారు. ఒక్కో రైతు విడివిడిగా కాకుండా, ఎక్కువ మంది రైతులు కలిసి చేస్తే మార్కెటింగ్ కి లాభంగా ఉంటుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. కేంద్ర పట్టు బోర్డు, బెంగళూరు సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ జి సుబ్రమణ్యం కార్యక్రమాన్ని ఉద్దేశించి వివరించారు. పట్టు రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో విస్తృతంగా అందించి, ఉత్పాద కతను, నాణ్యతను మెరుగుపరచడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం అని తెలియజేశారు. పట్టు పరిశ్రమ శాఖ సంయుక్త సంచాలకులు అనసూయ జిల్లాలో పట్టు పరిశ్రమ అభివృద్ధికి శాఖ చేపడుతున్న కార్యక్రమాలు వివరించారు. సమావేశంలో జిల్లాలో పట్టు పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. జిల్లాల నిర్వహించిన వేస్ట్ లైన్ సర్వే వివరాలను సమీక్షించి, రైతులకు సాంకేతిక పరిజ్ఞానం బదిలీ, నాణ్యమైన పట్టు ఉత్పత్తి, ప్రభుత్వ పథకాల సమర్థ అమలు, సంస్థల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో కేంద్ర పట్టు బోర్డు ములుగు కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ తిరుపాం రెడ్డి, డాక్టర్ గుండి రాఘవేందర్, హార్టికల్చర్ అధికారిని అనిత శ్రీ,, అధికారులు, రైతు ప్రతినిధులు ఇతర భాగస్వాములు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదు

**మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**విద్యార్థుల విజయం మార్పుకు సంకేతం**

**ప్రజా వ్యతిరేక పాలకులకు చెంపపెట్టు**

**- మాజీ మంత్రి పువ్వాడ**



ఖమ్మం అర్బన్, జూలై 25(ప్రభాత వార్త)

ప్రజావ్యతిరేక విధానాలతో పాలన సాగిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విద్యార్థుల పోరాటం, సాధించిన విజయం చెంపపెట్టు వంటిదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ పోరాటం కేవలం ఒక సమస్య పరిష్కారానికి మాత్రమే పరిమితం కాకుండా దేశంలో మార్పును కోరుకునే యువత సంకల్పానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. విద్యార్థులు, యువత ఆశయాలను విస్మరిస్తూ పాలన సాగిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ ఉద్యమం తీవ్రమైన హెచ్చరికగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల అభీష్టానికి విరుద్ధంగా వ్యవహరించే ప్రభుత్వాలను ప్రజలు సహించరని వారికి గుణపాఠం చెబుతారనే విషయాన్ని ఈ విజయం మరోసారి స్పష్టం చేసిందని అన్నారు. ఇకపై విద్యార్థులు, యువత సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూల దృక్పథంతో స్పందించి, ప్రజా సంక్షేమం, విద్యా అభివృద్ధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కల పెంపకం తప్పనిసరి

**23 డివిజన్లో ఇంటింటికి ఉచితంగా మొక్కలు పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్ షేక్ మక్బూల్**

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ కోసం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు విధిగా తమ నివాస ఆవరణలలో మొక్కల పెంపకం తప్పనిసరి అని బి.ఆర్.ఎస్. పార్టీ ఖమ్మం కార్పొరేషన్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ కార్పొరేటర్ షేక్ మక్బూల్ అన్నారు.. శనివారం ఖమ్మం నగరంలోని 23 డివిజన్లో ఇంటింటికి ఉచితంగా మొక్కలు పంపిణీ మాట్లాడారు..పర్యావరణం పరిరక్షణ లేకపోవడంతో ఎల్ ని నో, గ్లోబల్ వార్మింగ్ ఇతర ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షించుకునేవిదంగా మొక్కలు నాటడం వాటిని సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు.. అడవులను రక్షించడం, పర్యావరణం పచ్చగా ఉండాలంటే అడవులను రక్షించాలని, ఆయన అన్నారు. ఈ మేరకు మందార, గన్నేరు, రవ్వల రాణి,టెకోమో,కొరాట,సీతాఫలం,బొప్పాయి, ఉసిరి, మునగ మొక్కలను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇలియాస్ పాషా,, మూనాఫ్ షేక్ లాల,అజ్జు,ఖయుం,యూస్సీ రాణి,నాగమణి డివిజన్ జవా న్ వెంకటనారాయణ ,పార్క్ ఇంచార్జీ సైదులు ఆశా వర్కర్ నిర్మల పెద్దలు, తాజుదీన్ తదితరులు పాల్గొన్నారు




## కార్గిల్ అమరవీరులకు త్రివేణి ఘన నివాళి

**దేశభక్తిని చాటిన కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు**

ఖమ్మం విద్యా విభాగం జూలై 25, ప్రభాత వార్త:



"వీరుల త్యాగాలను స్మరిద్దాం... దేశభక్తిని పెంపొందిద్దాం" అనే సందేశంతో త్రివేణి టాలెంట్ స్కూల్స్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్-2026ను శనివారం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, కార్గిల్ యుద్ధంలో అమరులైన వీరుల త్యాగం చిరస్మరణీయమని, వారి ధైర్యసాహసాలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావంతో ఎదగాలని ఆకాంక్షించారు.పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, 1999 కార్గిల్ విజయం దేశ చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించబడిందని, సైనికుల త్యాగం వల్లే నేడు స్వేచ్ఛ అనుభవిస్తున్నామని తెలిపారు. దేశభక్తి, బాధ్యత, ఐకమత్యాన్ని విద్యార్థులు అలవరచుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. రెండు నిమిషాల మౌనం పాటించి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీఆర్ఓ కొత్తగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్ పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రియదర్శిని లో సైబర్ భద్రతపై వర్క్‌షాప్

**డిజిటల్ యుగంలో ప్రతి విద్యార్థి సైబర్ భద్రతపై అవగాహన కలిగి ఉండాలి**

**కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు**

ఖమ్మం విద్యా సంస్థ జూలై 25, ప్రభాత వార్త:



ప్రియదర్శిని మహిళా స్వయంప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులకు సైబర్ భద్రతపై ఒక రోజు వర్క్ షాప్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ.. కళాశాల పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటు ఆధునిక నైపుణ్యాలను అందించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. డిజిటల్ యుగంలో ప్రతి విద్యార్థి సైబర్ భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, వృత్తిపరమైన ప్రగతికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. బత్తుల. గోపాల్ మాట్లాడుతూ, ఇంజినీరింగ్ విద్య అనేది కేవలం సిలబస్‌కే పరిమితం కాకుండా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు, పరిశోధనా దృక్పథం, ఆవిష్కరణ సామర్థ్యాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్ భద్రత అనేది నేటి ప్రపంచంలో ప్రతి ఇంజినీరింగ్ విద్యార్థికి అత్యంత కీలకమైన అంశం. డిజిటల్ వ్యవస్థలు, క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధస్సు, ఇంటర్నెట్ ఆధారిత సేవలు విస్తరిస్తున్న నేపథ్యంలో సైబర్ సెక్యూరిటీపై అవగాహన ప్రతి ఒక్కరికీ అవసరమైంది. ముఖ్య వక్త శ్రీ రాజేష్ పాకలపాటి మాట్లాడుతూ, సైబర్ భద్రత అనేది కేవలం కంప్యూటర్ వ్యవస్థలను రక్షించే సాంకేతిక అంశం మాత్రమే కాకుండా, ప్రతి వ్యక్తి, ప్రతి సంస్థ దేశ భద్రతకు సంబంధించిన బాధ్యత కూడా. ప్రస్తుతం ఫిషింగ్, ర్యాన్సమ్‌వేర్, డేటా చోరీ, సోషల్ ఇంజినీరింగ్ వంటి సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయని అన్నారు, ఈ కార్యక్రమం లోఅకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ , కళాశాల విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మారెళ్ళపాడు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**అశ్వాపురం,ప్రభాతవార్త, జులై 25;**

మారెళ్ళపాడు ఎత్తిపోతల పథకం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తుమ్మల చెరువుకు మళ్లించాలని మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వారు మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు జాలే రామకృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ నాయకుడు గొర్రెముచ్చు రమణ తో కలిసి సీతారామ ప్రాజెక్ట్, మారెళ్ళపాడు ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ఈసందర్భంగా మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి మాట్లాడుతూ లెనినినో ప్రభావంతో వర్షాలు లేక మరోపక్క మారెళ్ళపాడు ప్రాజెక్టు పనులు ఆలస్యం అవుతుండడంతో సాగు నీళ్లు లేక ఈ ప్రాంత



రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వర్షాలు సరిగా లేకపోవడంతో సాగు భూములు బీడు భూములుగా మారే అవకాశం ఉందని, ఈ ప్రాంత రైతులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న సీతారామ జలాలు అందితే వేలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. తుమ్మల చెరువు నిండితే పరిసర గ్రామాల రైతులకు శాశ్వత ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి మారెళ్ళపాడు ప్రాజెక్టు పనులను త్వరగా పూర్తిచేసి రైతాంగం ఆశలు నెరవేర్చేలా సీతారామ జలాలను తుమ్మల చెరువుకు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు పనులు పూర్తైతేనే ఈ ప్రాంత వ్యవసాయానికి కొత్త ఊపిరి లభిస్తుందని, ఖరీఫ్ నాట్లు వేసే సమయం ఆసన్నమైందని, ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులు ఆలస్యమైనా రైతుల శ్రేయస్సు దృష్ట్యా ప్రభుత్వం ఆలోచించి ప్రాజెక్టు కెనాల్ నుండి నీటిని తీసుకొని, ప్రత్యేకమైన బారీ మోటారు ఏర్పాటుచేసి తుమ్మల చెరువు కి నీరు తరలించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాత వార్త, జూలై 25:**

పినపాక నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పన, విద్యాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల సక్రమ అమలే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన శనివారం మణుగూరు మండల పరిధిలో పలు అభివృద్ధి పనులకు భూమిపూజలు నిర్వహించారు. మండలంలోని సమితి సింగారం అశోక్‌నగర్‌లోని పీ ఎంహెచ్ హాస్టల్ వద్ద రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రహరీ గోడకు, విద్యానగర్ కాలనీలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించబోయే సీసీ రోడ్డు పనులకు, అలాగే



మణుగూరు డీఎస్పీ కార్యాలయం ఎదురుగా ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో రూ.25 లక్షలతో చేపడుతున్న గ్రౌండ్ లెవెలింగ్, ఆర్ఓ ప్లాంట్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా హాస్టళ్లు, పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న వసతులు,



భోజనం, తాగునీరు, పారిశుద్ధ్యాన్ని పరిశీలించి నాణ్యతా ప్రమాణాలతో పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రత్యామ్నాయ పంటలతోనే మేలు: ఏఈఓ

**మనుగూరు, ప్రభాత వార్త, జూలై 25:**

ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని వ్యవసాయ విస్తరణ అధికారి డాక్టర్ కొమరం లక్ష్మణరావు అన్నారు . మణుగూరు మండలంలోని చినరాయిగూడెం గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనిశ్చిత వర్షపాత పరిస్థితుల్లో వరి పంటకు బదులుగా తక్కువ నీటితో పండే అపారాలు, పెసలు, మినుములు, కందులు, మొక్కజొన్న పంటలను సాగు చేయాలని కోరారు. వాతావరణానికి అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టడం వల్ల నష్ట భయం తగ్గి స్థిరమైన ఆదాయం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు తెల్లం నర్సింహారావుతో పాటు పలువురు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయంను కలిసిన బీటీపీఎస్ కాంట్రాక్టర్లు



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 25:**

భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం (బీటీపీఎస్)లోని కాంట్రాక్టు పనుల మెర్జింగ్ విధానాన్ని నిలిపివేసి, పాత పద్ధతిలోనే స్థానిక కాంట్రాక్టర్లకు ఉపాధి కల్పించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం ప్రజా భవన్ క్యాంపు కార్యాలయంలో స్థానిక కాంట్రాక్టర్లు ఎమ్మెల్యేను కలసి వినతిపత్రం సమర్పించి తమ ఆవేదనను తెలియజేశారు. సమస్యపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే.. జెన్కో డైరెక్టర్ (సివిల్, విద్యుత్ సౌధ) అజయ్‌తో ఫోన్ లో మాట్లాడారు. బీటీపీఎస్ కోసం భూములిచ్చి నష్టపోయిన స్థానికుల ఉపాధికి భంగం కలిగించే మెర్జింగ్ సర్క్యులర్‌ను రద్దు చేయాలని కోరారు. జెన్కో సీఎండీ, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో కాంట్రాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## భద్రం కు నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు.

**అశ్వాపురం,ప్రభాతవార్త, జులై 25:**

మొండికుంట గ్రామానికి చెందిన ఇర్పా భద్రం శనివారం అనారోగ్యంతో అకస్మాత్తుగా మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకొని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లుమల్లారెడ్డి, జాలే రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, కాసరబాద శ్రీనివాస్ నివాళులర్పించి మృతుడి అంత్యక్రియలు నిమిత్తం 9500 రూపాయలను మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందచేశారు. అనంతరం ఇటీవల గ్రామంలో చనిపోయిన డేరంగుల రామస్వామి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యుల దశదిన ఖర్చుల నిమిత్తం 4000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ చలమల్ల శివకుమార్, వార్డు సభ్యులు రామగిరి శశిరేఖ, పాటి మన్మధ రెడ్డి, మర్రి అశోక్ రెడ్డి, పాయం సీతారాములు, తాటిపాముల రమేష్, పాయం ఎర్రయ్య, తెల్లం లాలయ్య, డేరంగుల వెంకన్న, డేరంగుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలులో వేగం పెంచాలి

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 25:**




ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో వేగవంతంగా అమలు చేయాలని, అధికారులు ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మణుగూరులోని తన క్యాంపు కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, పారిశుధ్య నిర్వహణ, ఉపాధి హామీ పనుల్లో నాణ్యత పాటించాలని ఆదేశించారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులకు ప్రత్యామ్నాయ సాగుపై అవగాహన కల్పించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా, ఆసుపత్రుల్లో సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో తహసీల్దార్, ఎంపీడీవో, సింగరేణి సమన్వయ అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.




## ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి నిరసన.



**అశ్వాపురం,ప్రభాతవార్త,**

మండల 25: మండల కేంద్రంలోని కాల్వబజార్‌కు చెందిన నూకల నవీన్ తనను గత మూడు సంవత్సరాలుగా ప్రేమిస్తున్నాడని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఇప్పుడు మరో యువతితో నిశ్చితార్థం చేసుకున్నాడని ఆరోపిస్తూ జగ్గారం గ్రామానికి చెందిన ఓ యువతి గురువారం నవీన్ ఇంటి ఎదుట టెంట్ వేసుకుని నిరసన చేపట్టింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం, నవీన్ తనతో వివాహం చేసుకుంటానని పలుమార్లు హామీ ఇచ్చాడని, ఆ నమ్మకంతో తన జీవితాన్ని అతనిపై ఆధారపెట్టానని పేర్కొంది. అయితే ఇటీవల అతను మరో యువతితో నిశ్చితార్థం చేసుకోవడంతో తనకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేసింది. యువతి ఇంటి వద్దకు వస్తున్న విషయం తెలుసుకున్న నవీన్ కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు స్థానికులు తెలిపారు. దీంతో బాధితురాలు ఇంటి ముందే కూర్చొని తనకు న్యాయం చేయాలని, ఇచ్చిన హామీ ప్రకారం తనను వివాహం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన కొనసాగించింది. విషయం తెలుసుకున్న మహిళా సంఘాల నాయకురాళ్లు సంఘటన స్థలానికి చేరుకుని బాధిత యువతికి మద్దతు ప్రకటించారు. ఆమెకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

## సర్పంచ్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి

**పినపాక, ప్రభాత వార్త, జులై 25.**

పాల్వంచ మండలం దంతులబోరు గ్రామ పంచాయతీ గిరిజన సర్పంచ్ వెంకటరమణ భద్రాచలంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం పట్ల డిసిసి ఉపాధ్యక్షుడు గోడిశాల రామనాథం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, వైద్యంలో నిర్లక్ష్యం లేదా అలసత్వం జరిగినట్లు తేలితే సంబంధిత ఆసుపత్రి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని అయన ప్రభుత్వాన్ని కోరారు. గిరిజన ప్రాంతాల ప్రజలకు ఆసుపత్రుల్లో మానవత్వంతో, బాధ్యతాయుతంగా, సకాలంలో వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.

## తుమ్మలచెరువు ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలి

**అశ్వాపురం,ప్రభాతవార్త, జులై 25;**



ఎలినినో ప్రభావం వలన వర్షాభావ పరిస్థితులు ఏర్పడి తుమ్మలచెరువు కి నీళ్లు రాకపోవడం వలన అలాగే మారేళ్లపాడు పనులు ఆలస్యమైతున్నందున సీతారామ కెనాల్ నుండి కుందారం, చదలవాడ, ఊరవాయ కాలువలకు నీళ్లు ఇవ్వాలని ఇరిగేషన్ డిఈ శ్రీనివాస్ కు ఆయకట్టు రైతులతో కలిసి నెల్లిపాక సొసైటీ మాజీ చైర్మన్ మర్రి మల్లారెడ్డి వినతి పత్రం ఇవ్వడం అందచేశారు. అలాగే సీతారామ కెనాల్ కు ఆయకట్టు మూడు కాలువల దగ్గర ఎక్కడ నీళ్లు ఇవ్వొచ్చు అని ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఖరీఫ్ సీజన్ మొదలైనందున సీతారామ కెనాల్ ద్వారా నీళ్లు ఇచ్చే అవకాశం ఉన్నందున ఇరిగేషన్ అధికారులు త్వరగా నిర్ణయం తీసుకొని కాలువ ద్వారా ఆయకట్టు రైతులకు నీళ్లు ఇవ్వాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డిఈ శ్రీనివాస్, ఎఈ సక్రు, మొండికుంట గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ చలమల్ల శివారెడ్డి, ఆయకట్టు రైతులు కొల్లు ఉప్పల్ రెడ్డి, ఆకిటి రవీందర్ రెడ్డి, ముద్దం సంజీవరెడ్డి, పూజల రవి, మర్రి శ్రీనివాస్ రెడ్డి, కొల్లు రవీందర్ రెడ్డి, సోమ వెంకటరెడ్డి, మర్రి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీకే ఓసి2 డిప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి



**మణుగూరు, ప్రభాత వార్త, జూలై 25:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా లోని పీకే ఓసి2 డిప్ సైడ్ కోల్ బ్లాక్‌ను సింగరేణి సంస్థకే కేటాయించాలని, లేనిపక్షంలో ఐక్య పోరాటాలు తప్పవని ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్ అన్నారు . ఆయన శనివారం పీకే ఓసి2లో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. మణుగూరు ఏరియాకు పర్యటనకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలసి వినతిపత్రం ఇచ్చేందుకు ప్రయత్నించగా, ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్రలో భాగంగానే తమను కలవలేదని ఆరోపించారు. మైన్ నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టర్లు, పార్టీ నేతలను లోపలికి అనుమతించడం తగదన్నారు. ఈ బ్లాక్‌లో 115 మిలియన్ టన్నుల నాణ్యమైన బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని, దీన్ని జెన్కో లేదా ప్రైవేట్ సంస్థలకు ఇస్తే బౌండరీ పరిమితుల వల్ల కేవలం 30 మిలియన్ టన్నులు మాత్రమే తీయగలరని, మిగతా 85 మిలియన్ టన్నులు వృథా అవుతుందన్నారు. అదే సింగరేణికి ఇస్తే పూర్తి బొగ్గును వెలికితీయవచ్చని వివరించారు. ఈ నిర్ణయం వల్ల మణుగూరులో పనిచేస్తున్న సుమారు 2,600 మంది శాశ్వత కార్మికులు, 3,200 మంది కాంట్రాక్ట్ కార్మికులు, స్థానిక వ్యాపారుల ఉనికి ప్రశ్నార్థకమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆగస్టు 4న జరిగే వేలం పాటలో ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించకపోతే రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలను కలుపుకొని తీవ్రస్థాయిలో నిరసనలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మల్లెల రాంనర్సయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మేకల ఈశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ పుల్లారావు, సురేందర్ రావు, పిట్ సెక్రటరీ శనిగరపు కుమారస్వామి, వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్ సుదీప్ బి. రవికుమార్, అబ్రహం, నాగుల సతీష్, బత్తుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైరా రిజర్వాయర్ ఆయకట్టు భూములకు సాగునీరు వెంటనే విడుదల చేయాలి

**వైరా టౌన్ జూలై 25 (ప్రభాతవార్త)**

వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలోని రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే సాగునీటిని విడుదల చేయాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని, నీటిపారుదల శాఖ అధికారులను డిమాండ్ చేశారు. సిపిఎం వైరా రూరల్, టౌన్ కమిటీల పిలుపు మేరకు శనివారం రైతులు మధిర రింగ్ రోడ్డు నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి వైరా నీటిపారుదల శాఖ (ఐబి) కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రాజెక్టు డీఈ నాగబ్రహ్మంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సీతారామ కాల్వ ద్వారా నీరు వస్తుందని ప్రకటించి తొలుత వైరా ప్రాజెక్టు ఆయకట్టుకు వరి సాగు కోసం పరిమితంగా నీటిని విడుదల చేసిన ప్రభుత్వం, అనంతరం ఎల్‌నినో ప్రభావం పేరుతో మధ్యలోనే నీటి విడుదల నిలిపివేయడం వల్ల ప్రాజెక్టు పరిధిలోని సుమారు 25 వేల ఎకరాల సాగుభూములు బీడుభూములుగా మారే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, అధికారుల ముందుచూపు లేని నిర్ణయాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ప్రస్తుతం వైరా ప్రాజెక్టులో నీటిమట్టం 16.6 అడుగులు ఉండటంతో పాటు సీతారామ కాలువల ద్వారా నిరంతరం నీరు వస్తున్నందున సాగునీటిని విడుదల చేయడానికి ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. గతంలో ప్రాజెక్టులో 10-12 అడుగుల నీరు మాత్రమే ఉన్నప్పటికీ ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేసి పంటలను కాపాడిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రస్తుతం నీటి లభ్యత అనుకూలంగా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి వైరా ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సాగునీటిని విడుదల చేయడంలో ప్రభుత్వం నిరక్ష ్యల్లో కొనసాగిస్తే ఆయకట్టు పరిధిలోని రైతులు, రైతు సంఘాలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలను ఐక్యం చేసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే రైతాంగమే స్వయంగా కాలువలకు నీటిని విడుదల చేసుకునే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంల తాళ్లపల్లి కృష్ణ, కిన్నెర కృష్ణ, ‾ కంచర్ల అనిత, మచ్చా మణి, తోట నాగేశ్వరావు, తూము సుధాకర్, మాగంటి తిరుమలరావు, చెర్కుమల్లి కుటుంబరావు, మల్లెంపాటి రామారావు, కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, తోట కృష్ణవేణి, ఎస్. వెంకటరెడ్డి, ద్రోణాదుల నాగేశ్వరరావు, చిత్తారు నాగరాజు, కంచర్ల నాగేశ్వరరావు, వీసీ సత్యనారాయణ, మొత్తం మాల విజయరాజు, బాణాల కృష్ణమాచారి




## నాగేశ్వరావును పరామర్శించిన టీడీపీ నేతలు



**ఇల్లందు అర్బన్ , జూలై 25, ప్రభాతవార్త:**

గత నెల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న ఇల్లందు పట్టణం ఒకటో వార్డు టీడీపీ సీనియర్ నాయకుడు భాసాని నాగేశ్వరావును స్థానిక పార్టీ నేతలు శనివారం పరామర్శించారు. ఇల్లందు నియోజకవర్గ సమన్వయకర్త ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో పార్టీ నేతలు పాలు, పండ్లు తీసుకెళ్లి నాగేశ్వరావు యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ, నాగేశ్వరావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పూర్తిగా కోలుకున్న తర్వాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, జాతీయ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వద్దకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి, జాతీయ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ ఎప్పటికప్పుడు ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారని, చంద్రబాబు నాయుడు స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారని తెలిపారు. తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర శాఖ నేతలు కూడా ఆసుపత్రికి వచ్చి పరామర్శించారన్నారు. పార్టీ సభ్యత్వం ఉన్నందున వర్తించే బీమా సౌకర్యాన్ని రాష్ట్ర పార్టీతో మాట్లాడి అందజేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా భాసాని నాగేశ్వరావు మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి ఆదుకున్న ముద్రగడ వంశీకి, ఫోన్ చేసి ధైర్యం చెప్పిన చంద్రబాబు నాయుడు, లోకేష్ లకు, ఖమ్మం నేత కేతినేని హరీష్, సర్పంచ్ రమేష్ బాబు..తో పాటు పార్టీ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు, సీనియర్ నాయకులు ..శ్యామ్ తివారి, కారు నర్సన్న, వేమూరి సల్మాన్ రాజ్, చెలిమేల బాబు, ఉన్నం భాస్కర్, కోపెలి రవి, రేసు అంజి, దాసరి గోపాలకృష్ణ, గోగెల రాజేష్, ముక్కు శ్రీవెద్, కామ ప్రణయ్, శివకృష్ణ, రెంటల మహేష్, భాసాని నవీన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కొమరారం కార్యదర్శి కిరణ్‌కు సన్మానం

**ఇల్లందు అర్బన్, జూలై 25, ప్రభాతవార్త:**

కొమరారంలో గత ఎనిమిది సంవత్సరాల కాలంగా ప్రజలకు సేవలు అందించి ఉద్యోగ బదిలీ రీత్యా మరో ప్రాంతానికి వెళ్ళిన భూక్యా కిరణ్ కు కొమరారం ప్రస్తుత, మాజీ పాలకవర్గం ఘనంగా సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ సన్మాన కార్యక్రమం సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు కొమరారం సర్పంచ్ అజ్మీర బిచ్చ సభా అధ్యక్షత వహించారు. కొమరారం ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకొని అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి ప్రచారంలోకి తీసుకెళ్లడంలో కార్యదర్శి భూక్య కిరణ్ ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కొమరారం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వైద్య శాలలో ఎలక్ట్రికల్, మంచినీరు, పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలను పొందారని తెలిపారు. ప్రజలతో స్నేహ సంబంధాలు, ప్రతి ఒక్కరితో కలిసిమెలిసి ఉండడం ఎవరికి ఏ సమస్య వచ్చినా దానిని ఎలా పరిష్కరించాలో అవగాహనతో తెలపడం, గ్రామపంచాయతీకి వచ్చిన అభివృద్ధి పనులపై సలహాలు సూచనలు ఇస్తూ తన ఉద్యోగ బాధ్యతను నెరవేర్చారని గ్రామ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుర్రి ప్రవీణ్, హై స్కూల్ హెచ్‌ఎం లింగ్యా, ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం ఉమారాణి, సీనియర్ జర్నలిస్ట్ లింగాల వెంకన్న, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ పోలేపల్లి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ కోరం ముత్తక్క, కొమరారం వ్యాపార వర్గం రాజేశ్వరరావు, పెద్ద చారి, మాజీ ఉపసర్పంచ్ మూడు మాలు, మాజీ పాలకవర్గ సభ్యులు వెలుగు శాంతారావు, వాంకుడోత్ శంకర్, విజయ, వేప రాణి, లక్ష్మీ, కుంజ పాపయ్య ప్రస్తుత పాలకవర్గ సభ్యులు భారతి, గుగులోతు శ్రీను, జోగ మాధవి, కాంపాటి మోనిక, పి వై ఎల్ నాయకులు వాంకుడోత్ మోతిలాల్, ప్రభుత్వ ఉపాధ్యాయులు, వివో లు, అంగన్వాడి టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, మిషన్ భగీరథ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లందులో మున్సిపల్ కార్మికుల ఆగ్రహం ఆగస్టు 10 నుండి నిరవధిక సమ్మె



**ఇల్లందు అర్బన్, జూలై 25, ప్రభాతవార్త:**

మున్సిపల్ కార్మికులకు రావాల్సిన బకాయిలు చెల్లించకపోవడంతో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ కార్మిక సంఘం టియుసిఐ ఆధ్వర్యంలో శనివారం ఇల్లందు పురపాలక సంఘ కమిషనర్, చైర్ పర్సన్ కు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి మాట్లాడుతూ కార్మికులకు 42 నెలల పీఎఫ్, 12 నెలల వేతన సవరణ బకాయిలు, 2018 నుండి ఎన్.ఎం.ఆర్, రిక్షా లాగే కార్మికుల బకాయిలు ఇంకా చెల్లించలేదన్నారు. ఉద్యోగంలో ఉండగా మరణించిన, వృద్ధాప్య కారణంగా పదవీ విరమణ పొందిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో పలుమార్లు పాలకవర్గానికి, పురపాలక అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వ్రాతపూర్వకంగా విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున తప్పనిసరి పరిస్థితుల్లోనే సమ్మెకు దిగుతున్నామని, ఆగస్టు 10వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేముల గురునాథం, నాయిని కృష్ణ, దుర్గా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో గాయత్రి పాలు కేంద్రం ప్రారంభం

**ఇల్లందు, జులై 25, ప్రభాతవార్త:**

ఇల్లందు మున్సిపాలిటీ 16వ వార్డులో సాయిబాబా ఆలయం ఎదురుగా ఏర్పుల సంతోష్-గాయత్రి దంపతులు ఏర్పాటు చేసిన గాయత్రి పాలు, పాలపదార్థాల కేంద్రంను మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, కౌన్సిలర్ ఉల్లింగ విజయలక్ష్మి సతీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసి, వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొని నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

## రవి నాయక్ లేకపోవడం న్యాయవ్యవస్థకు తీరని లోటు

**ఇల్లందుఅర్బన్, జులై 25, ప్రభాతవార్త:**



ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది రవి నాయక్ లేకపోవడం న్యాయవ్యవస్థకు, ముఖ్యంగా గిరిజన సమాజానికి తీరని లోటని పలువురు ( ఎ ˇ వ ఖ ఖ ు ల ు నివాళులర్పించారు. శనివారం ఇల్లందులో నిర్వహించిన రవి నాయక్ దశదిన కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, గిరిజన నాయకులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రవి నాయక్ చిన్న వయసులో అడ్వకేట్‌గా పనిచేశాడని, తనకు సోదరుడితో సమానమని పేర్కొన్నారు. అందరితో ఆప్యాయంగా మెలిగే వ్యక్తిత్వం కలిగిన రవి నాయక్ అకాల మరణం తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని పేర్కొన్నారు. గిరిజన కుటుంబం నుంచి ఎదిగి న్యాయవాదిగా ఉన్నత స్థానానికి చేరుకోవడమే కాకుండా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సేవలందిస్తూ ఎందరో పేదలకు, గిరిజనులకు న్యాయం చేయడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రమేష్, ఆడప పుల్లారావు, దమ్మలపాటి ప్రసాద్, కాటేపల్లి నవీన్, న్యాయవాది ధారావత్ చందు నాయక్, వాంకుడోత్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావాన్ని తగ్గిద్దాం..

## ..పశు సంపదను రక్షిద్దాం...

దమ్మపేట రూరల్ జూలై 25 ప్రభాత వార్త

:భారతదేశంలో పశు సంపద గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు, ఉపాధికి, పోషకాహారానికి మూలా స్తంభం లా ఉంది. ఇది పాల ఉత్పత్తిలో దేశాన్ని అగ్రగామిగా నిలపడం తో పాటు రైతన్నలకు వ్యవసాయంలో వెన్నుముకగా నిలుస్తుంది. అటువంటి పశు సంపదపై ఆధారపడిన మనకు



ఎల్ నినో ప్రభావం నుంచి పశువులను రక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. ఎల్ నినో ప్రభావం తో ఉష్ణోగ్రతలు పెరగడం, వర్షపాతం తగ్గడం, నీటి కొరత, మేత కొరత



తగ్గడం, పశువులలో వ్యాధుల ముప్పు పెరగడం జరుగుతుంది.

పశు గ్రాసమే పశు సంపదకు ప్రాణం ఎల్ నినో ప్రభావం తో పశుగ్రాస సమస్య ప్రధానంగా మారుతుంది. అందువల్ల రైతులు తమ భూమిలో కొంత భాగాన్ని పశు గ్రాససాగుకు కేటాయించడం అవసరం. హైబ్రిడ్ గడ్డి,మల్టీ కట్ సూపర్ నేపియర్, అవిశ ,గినియ, మొక్కజొన్న వంటి పచ్చి పంటలను సాగు చేయడం అవసరం.

ఎల్ నినో ప్రభావం నుంచి పశురక్షణ... ఉష్ణోగ్రతలు పెరిగినప్పుడు పశువులను నీడలో ఉంచడం, త్రాగునీరు ఎప్పుడు లభ్యంగా ఉండేలాగా చూడడం, పశువులను ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పనిచేయించకుండా ఉండటం. అవసరమైతే వైద్యుల సలహాను పాటించాలి. జాగ్రత్తలు పాటించడం ద్వారా ఎల్ నినో ప్రభావం నుంచి పశువులను సంరక్షించుకోవచ్చు.

రైతులకు జీవనోపాధి పశుసంపదే.. రైతులకు వ్యవసాయంలో కాలానికి అనుగుణంగా మాత్రమే ఆదాయాన్నిస్తాయి. కానీ పశు పోషణ ద్వారా ప్రతిరోజు ఆదాయం లభిస్తుంది. పాలు, గుడ్లు, మాంసం, మేకలు, గొర్రెలు విక్రయం, సేంద్రీయ



ఎరువు వంటి అనేక రూపాల్లో రైతుకు ఆదాయం సమకూరుతుంది. గ్రామంలోనే ఉపాధి పొందడంతో పాటు కుటుంబాన్ని కూడా సంరక్షించుకోవచ్చు.

## ప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం

అశ్వారావుపేట రూరల్, జూలై 25 ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండలంలోని ఆసుపాక గ్రామానికి చెందిన దంతినపల్లి సాయికుమార్‌కి వైద్యం నిమిత్తం లయన్స్ క్లబ్ అశ్వరావుపేట వారి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేశారు. సాయికుమార్‌కు యాక్సిడెంట్ జరిగి హాస్పటల్లో ఉండగా వైద్య ఖర్చు నిమిత్తం ఆయన కుటుంబ సభ్యులు లయన్స్ క్లబ్ వారిని ఆశ్రయించగా అశ్వారావుపేట లైన్స్ క్లబ్ అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబు, కార్యదర్శి బలమూరి సూర్యారావు ట్రెజరర్ జూపల్లి బ్రహ్మారావులు కుటుంబ సభ్యులకు రూ.25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి త్వరితగతిన హాస్పటల్లో ఉన్నటువంటి సాయికుమార్ కోలుకోవాలని సహాయం అందించారు. ఆర్థిక సహాయానికి సహకరించిన లయన్ మురళి మహిపాల్ నాయన, కోటగిరి సీతారామ స్వామి, సంక ప్రసాద్ రావు, జూపల్లి రమణారావుతో పాటు లయన్స్ క్లబ్ సభ్యులందరికీ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## పేటలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై సమీక్ష



అశ్వారావుపేట రూరల్, జూలై 25 ప్రభాతవార్త:

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సర్ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ ఓటరు నమోదు కార్యక్రమం పురోగతిపై తహసీల్దార్ డి. కిషోర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో సర్ ఓటరు నమోదు కార్యక్రమం దాదాపు 86 శాతం పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా జూపల్లి రమేష్ బాబు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదును పూర్తి చేసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, చీకటి శ్రీనివాసరావు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ సేవా సదన్ వృద్ధాశ్రమానికి రూ. 10,116 విరాళం

అశ్వారావుపేట అర్బన్, జూలై 25 ప్రభాతవార్త:




అమ్మ సేవా సదన్ వృద్ధాశ్రమ నిర్వహణకు చేయూతగా పట్టణానికి చెందిన ప్రముఖ దాత పెనుమత్స సుబ్బరాజు ఆర్థిక సహాయం అందించారు. ఆశ్రమ నిర్వహణ నిమిత్తం ఆయన తనవంతు సహాయంగా రూ. 10,116/ ల నగదును శనివారం ఆశ్రమ నిర్వాహకులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా దాత పెనుమత్స సుబ్బరాజు సేవానిరతిని ఆశ్రమ నిర్వాహకులు అభినందిస్తూ, ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వయసు మళ్లిన వృద్ధులకు, నిరాశ్రయులకు ఆశ్రయం కల్పిస్తున్న తమ సదన్ నిర్వహణకు ఇలాంటి దాతల సహకారం ఎంతో ప్రాధాన్యమైనదని వారు పేర్కొన్నారు. సమాజంలో ఉన్న మిగతా దాతలు కూడా ముందుకు వచ్చి తమవంతు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు కోరారు

## విద్యార్థులకు బ్యాగుల వితరణ.

కారేపల్లి, జూలై 25, ప్రభాతవార్త

రాజకీయాలకతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చేస్తున్న కృషి మరువలేనిది అన్నారు.వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ పుట్టినరోజు సందర్భంగా శనివారం సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నారై గుడిపూడి తిరుమలరావు ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ స్కూలు బ్యాగులను వితరణగా తిరుమలరావు అందించారు.ఈ సందర్భంగా తిరుమల రావు మాట్లాడుతూ, వైరా శాసనసభ్యులు ప్రజల మనిషి రాజకీయాలకతీతంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఇంకా ప్రజాసేవలో నిమగ్నమై ఉన్నత పదవులు సాధించాలని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రధాన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నేతలను సమన్వయపరుస్తూ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గ్రామాల అభివృద్ధిలో నిధులు మంజూరు చేస్తూ కార్యకర్తల మనోభావాల కనుగుణంగా ఎమ్మెల్యే పని చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనం ఎల్లయ్య, ఉపసర్పంచ్ కందుల శ్రీనివాసరావు, కార్యదర్శి కె.అనూష పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి అనూష, జీపిఒ వెంకటేశ్వర్లు, వీఆర్ఏ నూకల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు మూడు శ్రీనివాస్ , భూక్యా రమేష్, గ్రామస్తులు జక్కుల కుమార్, ఓరికొర్ల వీరభద్రం, సామినేని తిరుపతి రావు, తాళ్లూరి అప్పారావు, చెరుకూరి రామారావు, మందా రామారావు, చెరుకూరి కృష్ణమూర్తి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.




## నేడు మేరు సంఘం జిల్లా కమిటీ సమావేశం

దమ్మపేట రూరల్ జూలై 25 ప్రభాతవార్త

:నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మేరు సంఘం సమావేశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని దమ్మపేట మండల మేరు సంఘం అధ్యక్షుడు రావెల్లి అజయ్ కుమార్ తెలిపారు. ఈ సమావేశం పాల్వంచలోని మాడిశెట్టి రాజ్ మనోహర్ నివాసంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి మేరు సంఘ బాధ్యులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కన్వీనర్ అడపా వెంకటేశ్వరరావు, తాళ్ల వెంకటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మేరు సంఘ అధ్యక్షులు తాళ్ల రవికుమార్ పాల్గొననున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కార్పొరేషన్ చైర్మన్, వైస్ చైర్మన్ లను జిల్లాకు ఆహ్వానించుట, మేరు జనాభా సేకరణ మొదలగు ముఖ్య విషయాల గురించి చర్చించడం జరుగుతుందని దమ్మపేట, అశ్వారావుపేట, ములకలపల్లి మండలాల సంఘ బాధ్యులు హాజరు కావాల్సిందిగా రావెల్లి అజయ్ కుమార్ కోరారు.

## చంద్రుగొండ కోఆర్డినేటర్‌కు సన్మానం



దమ్మపేట, జూలై 25 ప్రభాతవార్త:

మండలంలోని గండుగులపల్లి లోని క్యాంప్ కార్యాలయంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన సర్ ప్రక్రియ కార్యనిర్వహణ లో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గం స్థాయి లోని 5 మండలాల అధ్యక్షులు, జిల్లాస్థాయి నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో సర్ ప్రక్రియలో భాగంగా కార్యచరణ రూపొందించడానికి జిల్లాస్థాయి నాయకులను, 5 మండలాలకు ఇంచార్జీ లు గా నియమించటం జరిగింది. ఈ క్రమంలో చంద్రుగొండ మండల ఇంచార్జీగా తుమ్మ రాంబాబుని నియమించారు. చంద్రుగొండ మండలం లో కొన్ని బూత్ లలో 100 మిగతా బూత్ లలో 80,90శాతం పూర్తిచేయటం, రాత్రి పగలు అనే తేడా లేకుండా తన వంతు కృషి చేసి చంద్రుగొండ మండ లాన్ని ముందుంచిన సందర్భంగా నియోజక వర్గం లో చంద్రుగొండ మండలంలో ఎక్కువ సర్ ఎన్యుమరేషన్ పూర్తయిన సందర్భంగా శాలువాతో ఎమ్మెల్యే జారె కోఆర్డినేటర్ మేడరాజుల దిలీప్‌ని ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో చంద్రు గొండ మండల అధ్యక్షులు నల్లమోతు వెంకట రమణ , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిన్నం శెట్టి మహేష్, అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఐదు మండలాల అధ్యక్షులు, జిల్లా స్థాయి నాయకులు కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సీతారామ కెనాల్స్ మాకు వద్దు పీసా గ్రామ సభల్లో తీర్మానం

దమ్మపేట, జూలై 25 ప్రభాతవార్త:

సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ తమకు వద్దని పీసా గ్రామ సభల్లో శనివారం తీర్మానం చేశారు. దమ్మపేట మండలంలోని పట్వారిగూడెం, పార్కెలగండి, బాలరాజుగూడెం, అంకంపాలెం, ఆర్లపెంట గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా పంచాయతీల సర్పంచుల ఆధ్వర్యంలో పీసా గ్రామ సభలు నిర్వహించారు. తామంతా పామాయిల్ సాగు చేసుకుంటున్నామని, పామాయిల్ పంటకు డ్రిప్ ద్వారా నీటి తడులు అందిస్తున్నామని తీర్మానాల్లో పేర్కొన్నారు. సీతారామా డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ ఉపయోగం లేదని తీర్మానాల్లో వివరించారు. భూగర్భ జలాల అభివృద్ధికి ఫీడర్, సర్ఫస్ చానెల్స్ ద్వారా చెరువులను నింపాలని కోరారు. తీర్మాన ప్రతులను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్, భద్రాచలం ఐటిడిఏ పిఒ లతో పాటు ఇతర పెద్దలకు వినతి పాత్రలతో కలిపి ఇస్తామని ఆయా గ్రామాల సర్పంచులు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో అమలులో ఉన్నా పీసా చట్టాన్ని గౌరవించి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కూరం అర్జున్ రావు, మోకాళ్ల గురుమూర్తి, కొమరం సుశీల, శ్రీను, సోడె గంగరాజు పాల్గొన్నారు.

# ఘనంగా పొన్నెకల్లు మాజీ సర్పంచ్ గింజల వెంకటప్పయ్య వర్ధంతి

**నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి**

**వెంకటప్పయ్య ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపు**

*కామేపల్లి, జూలై 25 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామం లో దివంగత సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్,సొసైటీ చైర్మన్ గింజల వెంకటప్పయ్య 19వ,వర్ధంతి కార్యక్రమం పొన్నెకల్లు క్రాస్ రోడ్ లోని వారి స్మారక స్థూపం వద్ద శనివారం ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా వెంకటప్పయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు.అనంతరం వారి తనయుడు,జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి మాట్లా డుతూ ఉమ్మడి గ్రామ పంచాయతీలో సుదీర్ఘ కాలం పాటు సర్పంచ్ గా కొత్త లింగాల సొసైటీ చైర్మన్ గా పరిపాలన చేసి ఉమ్మడి పొన్నెకల్ గ్రామ పంచాయతీని జిల్లాలో ఉత్తమ పంచాయతీగా పేరు తీసు కొచ్చారని అన్నారు.అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ఈ ప్రాంత ప్రజలకు ఆదర్శప్రాయుడిగా నిలిచారని కొనియా డారు.గిరిజనులను, బడుగు బలహీన వర్గాల పేద ప్రజలను అక్కున చేర్చుకొని నేను ఉన్నానని ధైర్యం ఇచ్చి ముందుకు నడిపారని,ఈ ప్రాంతంలో ప్రజలకు పార్టీ లకతీతంగా ఎవరికి ఏఇబ్బంది వచ్చినా నేనున్నానని ముందు ఉండి నడిచిన మహా వ్యక్తి ని,అలాంటి మహా నాయకుడి ఆశయాలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కొన సాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో సర్పంచ్ కుమారి గుగులోత్ భూమిక వీరన్న, ఉప సర్పంచ్ మల్లెల వసం తరావు,గ్రామ శాఖ అధ్యక్షులు వల్లభనేని అశోక్,వారి కుమారులు గింజల సురేందర్ రెడ్డి,ఇంటెలిజెన్స్ ఎస్ ఐ గింజల నరసింహారెడ్డి,జిల్లా తెలుగు యువత నాయ కులు నూకల శ్రావణ్ కుమార్, మల్లెల సత్యం, సత్యనారాయణ, లింగయ్య, సుజిత్ రెడ్డి, స్వరాజ్యం, సబిత తదితరులు పాల్గొని వెంకటప్పయ్యకు ఘనంగా నివాళులర్పించారు.



# తొలి ఏకాదశితో.. కిటకిటలాడిన దేవాలయాలు.

*ఏన్కూరు,జూలై 25, ప్రభాతవార్త :*

పురాణాల ప్రకారం స్థితి కారకులైన శ్రీ మహావిష్ణువు పాల కడలిలో ఆషాడ శుద్ధ ఏకాదశి నాడు యోగ నిద్రకు ఉప క్రమిస్తాడని తెలియజేయడంతో దీనినే శయన(తొలి)ఏకాదశి అంటారు.ఏకాదశి నుంచే హిందువుల పండుగలు ప్రా రంభమవుతాయి.హిందువులకు మొదటి పండుగ అయిన..ఆషాడ తొలి ఏకాదశి పండుగ సందర్భంగా ఏన్కూరు మండలంలోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.మండల పరిధిలోని రేపల్లెవాడ..నాచారం గ్రామాల మ ధ్య వీరభద్రుని స్వామి గుట్టపై వెలిసిన శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి..పద్మావతి అమ్మవార్ల దేవాలయాలలో..గా ర్లఒడ్డు గ్రామంలోని వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ ృ నరసింహ స్వామి దేవాలయంలో..హిమామ్ నగర్ గ్రామంలోని శ్రీ పంచ ముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో.. ఏనుకూరులోని శ్రీ నాగ శివ సాయి త్రిమాత జ్ఞాన క్షేత్రమునందలి కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా మందిరంలో..అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి శివాలయంలో..చెరువు కట్ట బ జార్ లోని దక్షి ణ ముఖ భక్త ఆంజనేయస్వామి ఆలయంలో..శ్రీ సీతారామచంద్ర స్వామి కోదండ రామాలయంలో..శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో..తిమ్మారావుపేట..తూతక్కలింగన్నపేట గ్రామాలలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయాలతో పాటు..ఇతర ఆలయాలలో వేద పండితులు స్వామివార్లకు అభిషేకా లు..అర్చనలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం నుంచి భక్తులు..మహిళలు..ఆలయాలకు చేరు కుని స్వామివార్లకు ధూప..దీప నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సంవత్సరంలో తొలి ఏకాదశి పండుగ కావడంతో చిన్నారులు..పెద్దలంతా సంప్రదాయ దుస్తులు ధరించి ఆలయాలకు వెళ్లి ప్రజలంతా చల్లగా ఉం డాలని..పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ..ఏ మంచి పని ప్రారంభించాలన్నా దశమి..ఏకాదశిమిలపై ఎదురుచూడడం హిందూ సాంప్రదాయంలో పవిత్రమైన రో జు తొలి ఏకాదశి.ఏడాది పొడగునా ఉండే 24 ఏకాదశిలలో ఆషాడ శుక్ల ఏకాదశి తొలి ఏకాదశిగా పరిగణిస్తారని ప్రతి సంవత్సరం ఆషాడ శుక్ల ఏకాదశిని తొలి ఏకాదశి అంటారని..తొలి ఏకాదశి వచ్చిందంటే..ఇక వరుసగా పం డుగలు వస్తాయని వేదపండితులు వెల్లడించారు.



# కట్ల సంతోష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు

**3 వేల మందికి అన్నదానంప్రజాసేవలో మరిన్ని**

**విజయాలు సాధించాలని ఆకాంక్షలు**

*వైరా టౌన్ జూలై 25 (ప్రభాతవార్త)*

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు శనివారం వైరా పట్టణంలో అపూర్వ ఉత్సాహం మధ్య ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో వేలాది మంది కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్న రాందాస్ నాయక్‌కు కట్ల సంతోష్, చెరుకూరి కిరణ్ భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక రింగ్ రోడ్డు నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలు జైజైధ్వానాలు చేస్తూ, టపాసులు పేలుస్తూ, పూలవర్షం కురిపిస్తూ ఎమ్మెల్యేను ఊరేగింపుగా తీసుకెళ్లారు. జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ఎమ్మెల్యేతో కేక్ కట్ చేయించి సంబరాలు జరిపారు. జన్మదిన వేడుకల్లో భాగంగా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాందాస్ నాయక్, సుడా చైర్మన్ పువ్వాల దుర్గాప్రసాద్, మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బోర్రా రాజశేఖర్, పీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు , మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ తో కలిసి ప్రారంభించారు. సుమారు మూడు వేల మంది ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనం చేశారు. జన్మదినాన్ని సేవా కార్యక్రమంతో ముడిపెట్టడం అభినందనీయమని పలువురు కొనియాడారు.ఈ సందర్భంగా కట్ల సంతోష్ మాట్లాడుతూ, వైరా నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం, సాగునీరు, సంక్షేమ పథకాల అమలుకు కోట్లాది రూపాయల నిధులను తీసుకువచ్చి అభివృద్ధి పనులను వేగవంతం చేశారని పేర్కొన్నారు. ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షి ంచారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ, తనపై ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు చూపుతున్న ప్రేమాభిమానాలు జీవితాంతం మరువలేనివని అన్నారు. తనపై ఉంచిన నమ్మకానికి తగ్గట్టుగా వైరా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని తెలిపారు. ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల సహకారంతో మరింత బాధ్యతగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ రంగారావు, చెరుకూరి కిరణ్, పమ్మి అశోక్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, తాటిపూడి సర్పంచ్ జవ్వాజి అశ్విని, ఖానాపురం సర్పంచ్ బాలాజీ, కౌన్సిలర్లు మోరు శ్రీకాంత్, ధిరావత్ వెంకటేశ్వర్లు, గోరుంట్ల శ్రీదేవి, బత్తుల సుమతి, నాయకులు గుమ్మ రోశయ్య, రాయల రాము, జవాజి నాగరాజు, మచ్చ బుజ్జి, కట్ల నాగరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు చలపతి, సురేందర్, పూర్ణయ్య, ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.






# యువత అగ్రహ జ్వాలకు మోకరిల్లిన నిరంకుశత్వం

**ప్రజాస్వామ్య పోరాటంలో విద్యార్థి యువత ఐక్యతదే విజయం**

**పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వి.రాకేష్**

**అణచివేత ఎంత తీవ్రంగా ఉంటే... తిరుగుబాటు అంత ప్రతిధ్వనిస్తుంది**

**ఐక్యమైన విద్యార్థి శక్తి ముందు ఏ నిరంకుశత్వమైనా తలవంచాల్సిందే**

*కామేపల్లి, జూలై 25 ప్రభాత వార్త :*

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం కేవలం ఒక పదవీ త్యాగం మాత్రమే కాదని, అది కేంద్రంలోని మోడీ ప్రభుత్వ నిరంకుశ, అణచివేత వైఖరిపై భారత విద్యార్థి, యువజన లోకం సాధించిన చారిత్రక విజయమని ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్ ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వి.రాకేష్ శనివారం స్పష్టం చేశారు. విద్యార్థుల నెత్తుటి త్యాగాలు, మడమ తిప్పని సమరశీల పోరాటమే కేంద్ర ప్రభుత్వ మెడలు



వంచి ఈ రాజీనామా బాట పట్టేలా చేసిందని ఆయన ఉద్ఘాటించారు.విద్యాశాఖలో పేరుకు పోయిన తీవ్ర అవినీతి, నిరుద్యోగంపై యువత సల్పిన ఆగ్రహ పోరాటం ముందర అణచివేతలు, బుల్డోజర్ సంస్కృతి,కార్పొరేట్ శక్తుల బలం నిలబడలేవని ఈ ఉద్యమం మరొక సారి రుజువు చేసింది. రాజ్యాంగ విలువల పట్ల నిరక్ష ్యంl వహిస్తూ, రాజ్య వ్యవస్థలతో కుమ్మక్కైన తీరుపై విద్యార్థి లోకం ఖచలిచీమల దండుఖిలా ఏకమై కడిగిపారేసింది. తమ హక్కుల కోసం, విద్యా ఉపాధి కోసం ప్రశ్నించే ప్రతి విద్యార్థిని, పౌరుడిని ఖదేశద్రోహులుఖిగా చిత్రీకరించే బీజేపీ ప్రభుత్వ కుట్రలకు ఈ ఉద్యమ విజయం ఒక బలమైన చెంపపెట్టు లాంటిదని అన్నారు.ఈ సమరశీల విద్యార్థి ఉద్యమం అందించిన స్ఫూర్తితో దేశంలో ప్రతి విద్యార్థి, యువకుడు ఒకే తాటిపైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు.రాజ్యాంగ హక్కుల రక్షణ కోసం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం నేటి జెన్ జెడ్ తరం ఐక్యమై ముందుకు కదలాలన్నారు. దేశంలో నిరంకుశ ధోరణులను శాశ్వతంగా పాతరేసే వరకు, విద్యా హక్కులను కాపాడుకునే వరకు ప్రతి విద్యార్థి ఈ స్ఫూర్తితో మరొక స్వాతంత్ర్య సంగ్రామంలా ఈ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఎన్ వి రాకేష్ కోరారు.

# వర్షాలు కురవాలని... పంటలు పండాలనికోరుతూ పాత లింగాల గ్రామస్తుల పూజలు

**గ్రామ దేవతకు మొక్కులు చెల్లింపు**

*కామేపల్లి, జూలై 25 ప్రభాత వార్త:*

కామేపల్లి మండలం పాత లింగాల గ్రామం లో వర్ణుడు కరుణించి వర్షాలు సమృద్ధి గా కురిపించాలని కోరుతూ శనివారం గ్రామస్తులు,మ హిళలు గ్రామ దేవత అయి న బొడ్రాయికి నీళ్లు పోసి సాంప్రదాయ బద్ధంగా, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.పుష్కలం గా పంటలు పండాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ కిన్నెర సుజాత,పంచాయతీ సెక్రెటరీ అనిత, వార్డు మెంబర్లు పూజలు నిర్వ హించి మొక్కలు చెల్లించుకున్నారు.



# జేవీఆర్ సిహెచ్పిని సందర్శించిన కోల్ ట్రాన్స్పోర్ట్ ఈడి రెహమాన్

**సత్తుపల్లి జూలై 25 ప్రభాత వార్త**

సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని జె.వి.ఆర్ సిహెచ్ పినీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ట్రాఫిక్ ట్రాన్స్పోర్టేషన్ (కోల్) మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్ (రైల్వే బోర్డ్) సయ్యద్ అబ్దుల్ రహమాన్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా సయ్యద్ అబ్దుల్ రెహమాన్, బి వెంకన్న ఐఆర్టిఎస్, ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ లు సిహెచ్ పి ఆవరణలో మొక్కలను నాటారు. ఈ పర్యటన సందర్భంగా జేవిఅర్ సిహెచ్ పి లోని సైలోబంకర్, రైల్వే లోడింగ్ పాయింట్లు, సిగ్నలింగ్ సిస్టంను సత్తుపల్లి ఏరియాలోని రైలు మార్గం ద్వారా కోల్ ట్రాన్స్పోర్టేషన్ వివరాలను బి వెంకన్న ఐఆర్టిఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, డి నరేంద్ర వర్మ సీనియర్ డివోఎం సికింద్రాబాద్ డివిజన్ సత్తుపల్లి ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ సత్తుపల్లి ఏరియాలోని రైల్వే మార్గం ద్వారా కోల్ డిస్పాచ్



వివరాలను తెలియజేశారు. ఈ పర్యటన మొక్క ఉద్దేశం రాబోయే రోజుల్లో కోల్ ట్రాన్స్పోర్టేషన్ పెంచేందుకు అవకాశాలను ఈ మీటింగ్ లోచర్చించారు. ఈ కార్యక్రమం లో డి నరేంద్ర వర్మ సీనియర్ డివోఎం సికింద్రాబాద్ డివిజన్ ,బి వెంకన్న ఐఆర్టిఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవీమ్మెట్), జేవిర్ ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్వీఆర్ ప్రహ్లాద్ , ఏరియా ఇంజనీర్ కె సోమశేఖర రావు, ఎస్ ఓ టు జిఎంబొల్లం శ్రీనివాస్ , జెవిఆర్ సిహెచ్ పి ఎస్సీ(ఇ యం) సాయినాథ్ , ఎ రవి కుమార్ ఎస్సీ (సివిల్) ఇతర రైల్వే అధికారులు పాల్గొన్నారు.




# నర్సరీలకే పరిమితమైన మొక్కలు

**కల్లూరు, జులై 25, ప్రభాతవార్త**



కల్లూరు మండల పరిధిలోని 23 గ్రామపంచాయతీలలో నర్సరీలలో వర్షాభావ పరిస్థితుల వలన మొక్కలు నర్సరీలకే పరిమితమయ్యాయి. మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీలలో 23 నర్సరీలలో పెరుగుతున్న మొక్కలు 69000 కొత్తవి కాగా పాత మొక్కలు 1 ,5000 మొక్కలు నరసరీలకే పరిమితమై ఉన్నవి. వర్షాభావ పరిస్థితుల వలన తరుణం దాటి ఉండటం నర్సరీలకే పరిమితమయ్యాయి. మండల పరిధిలోని తాళ్లూరు ,తెలగవరం మర్లపాడు ,చెన్నూరు, లింగాల ,ఎర్ర బోయిన పల్లి ,చంద్రుపట్ల, రఘునాథ్ గూడెం, లక్ష్మీపురం ,బత్తులపల్లి, పేరువంచ ,తదితర గ్రామాలలో ఎల్ నినో ప్రభావంతో ఆలస్యం అవు తున్నట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ ఏపీవో హేమమాలినిలు తెలుపుతున్నారు. కొన్ని గ్రామాలలో నాటేందుకు గుంతలు తీసి ఉండగా వర్షాలు రానందున మొక్కలు సిద్ధంగా ఉంచిన కూడా వర్షాభావ పరిస్థితులలో వేయలేకపోతున్నామని అధికారులు పేర్కొంటున్నారు.

# విద్యార్థుల విజయానికి తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సహకారం అవసరం

బీసీ వెల్ఫేర్ కల్లూరు సబ్ డివిజనల్ అధికారి గ్రేసమ్మ...



**సత్తుపల్లి జూలై 25 ప్రభాతవార్త** విద్యార్థులకృషికితల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం తోడైనప్పుడే వారు ఉన్నత శిఖరాలను అధిరోహించ గలరని కల్లూరు సబ్ డివిజన్ బీసీ వెల్ఫేర్ అధికారి గ్రేసమ్మ అన్నారు. శనివారం స్థానిక బీసీ బాలుర వసతి గృహంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తల్లిదండ్రులు తరచూ వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల చదువు, ఆరోగ్యం, వసతి సౌకర్యాల గురించి తెలుసుకోవాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు, రాయితీలను సద్వినియోగంచేసుకోవాలని కోరారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు, తల్లిదండ్రులు పరస్పర సహకారంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోందు, విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు, బీసీ బాలికల కళాశాల వార్డెన్ జ్యోత్స్న, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు భగీరథ యత్నాలు

**కల్లూరు, జులై 25, ప్రభాతవార్త**



కల్లూరు మండలం పరిధిలోని పలు గ్రామాలలో రైతులు వాగులు, వంకల వద్ద ఆయిల్ ఇంజన్లతో నీటిని తోడి పంటలను రక్షించు కుంటు న్నారు. మండల పరిధిలోని చిన్న కోరు కోండి, పెద్ద కోరుకొండి, చెన్నూరు, ఎర్ర బోయినపల్లి, లింగాల ,పుల్లయ్య బంజర, తదితర గ్రామాలలో వాగులు వంకల వద్ద వర్షపు నీరు నిల్వ ఉండటంతో పంటలను రక్షించుకునేందుకు రైతులు భగీరథయత్నాలు చేస్తున్నారు. ఏ విధంగా అయినా ఎంత ఖర్చైనా సరే వాగుల నుంచి నీరు నిల్వ ఉన్న ప్రవహిస్తున్న నీటిని ఆయిల్ ఇంజన్లతో తోడి రక్షించుకుంటున్నారు. వాగు వంకలను ఆధారంగా చేసుకొని పంటలను సాగుచేసుకుంటున్న రైతులు ఈ విధంగా వారం రోజులుగా నీరు తోడి రక్షించుకుంటున్నారు

# 27న గేదెల వేలం పాట

**సత్తుపల్లి జూలై 25 ప్రభాత వార్త**

ఏంసూరు మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామపంచాయతీలోని గత రెండు నెలల నుంచి బందే ల దొడ్డిలో ఉంటున్న రెండు గేదెలు ఒక దూడను సోమవారం వేలం వేయుటకు గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానించింది. ఈ గేదెలు గత రెండు నెలల నుంచి బందెల దొడ్లో ఉన్న విషయం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు, పెనుబల్లి, సత్తుపల్లి, పక్క మండలాల్లోని వారికి సైతం తెలియజేసినప్పటికీ ఈ గేదలు ఆచూకీ కోసం ఎవరో రాకపోయేటప్పటికి ఉన్నతాధి కారుల అనుమతితో వేలం వేయుటకు గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసింది. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించే ఈ యాలం పాటలో పాల్గొన్న దలచినవారు 2000 రూపాయలు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాలని పాలకవర్గం పేర్కొంది. ప్రభుత్వ రేటు ప్రకారం ఒక్కో గేద 60,000 వేల రూపాయలు చొప్పున రెండు గేదలు 1,20,000 వేల రూపాయలు కాగా



దూడ 15,000 రూపాయలుగానిర్ణయించారు. పైన నిర్ణయించిన రేట్ల ప్రకారం వేలం వేయుటకు గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానించింది. సోమవారం ఎర్రగుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ఈ వేలంపాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పంచాయతీ పాలకవర్గం తెలిపింది. ఆసక్తి గలవారు ఈ వేలం పాటలో పాల్గొనాల్సిందిగా కోరుతున్నారు.

# బూర్గంపహాడ్‌లో ఎస్ఐఆర్‌లో తొలి ఘనత

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**



సమగ్ర ఓటరు సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)లో బూర్గంపహాడ్ మండలంలోని లక్ష్మీపురం గ్రామం విశేష ఘనత సాధించింది. గ్రామంలోని 225, 226 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎస్ఐఆర్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేసి మండలంలో తొలి గ్రామంగా లక్ష్మీపురం నిలిచింది. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాల ధృవీకరణ, సర్వే కార్యక్రమాలను బి.ఎల్.ఓలు యుద్ధప్రాతిపదికన నిర్వహించి లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. దీంతో బూర్గంపహాడ్ మండలంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిస్థాయిలో పూర్తి చేసిన తొలి గ్రామంగా లక్ష్మీపురం రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా 225వ బూత్ బి.ఎల్.ఓ బి. దేవకరుణ, 226వ బూత్ బి.ఎల్.ఓ యు. వెంకమ్మలను గ్రామ సర్పంచ్ బాదం వెంకటేశ్వర రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. వారి నిబద్ధత, చిత్తశుద్ధితో చేసిన కృషిని గ్రామస్థులు ప్రశంసించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో మిగతా గ్రామాల బి.ఎల్.ఓలు కూడా లక్ష్మీపురం గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని త్వరితగతిన పనులు పూర్తి చేసి మండలాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా నిలపాలని ఈ సందర్భంగా సర్పంచ్ కోరారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

**పెనుబల్లి, జులై 25, ప్రభాతవార్త**



పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలో శనివారం సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పలు కుటుంబాల పరామర్శించారు. లంకపల్లి గ్రామపంచాయతీలో రిటైడ్ లైన్మెన్ గద్దల యాకోబు ఇటీవల మరణించగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే గురవాయిగూడెం గ్రామంలోని షేక్ యాకుబ్ వలి మరణించగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సండ్ర వెంట లంకపల్లి టిఆర్ఎస్ నాయకులు చిలుకూరి వెంకట రామారావు, ముత్తం పురుషోత్తం, గొల్లమందల సూరి, కొర్ర రఘు, తెల్ల గొల్ల జనార్ధన్, గడగుట్టి రాజేష్, కుర్ర రాజీవ్, ముత్తు రామారావు, నున్న శేషగిరి, మాచినేని మధు తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ఫౌండేషన్ తోపుడు బండి వితరణ

**కల్లూరు, జులై 25, ప్రభాతవార్త**

కల్లూరు మున్సిపాలిటీకి చెందిన ఉలాస నాగమణి భర్త నరసింహారావు భార్యభర్తలు ఇద్దరు రోజు కూలీ పనులకు వెళ్తేనే కుటుంబ గడుస్తుంది. ఎలాంటి ఆస్తులు లేవు, భర్త ఆనారోగ్యం కారణంగా, ఇల్లు గడవటం కష్టంగా ఉంది. వారి సంతానం ఇద్దరు కల్పనా, జోష్నా ఇద్దరు అమ్మాయిలు ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్నీ స్ఫూర్తి ఫౌండేషన్ వారి దృష్టికి తీసుకురావడంతో కుటుంబం పోషణ నిమిత్తం కూరగాయలు అమ్ముకోవడానికి 20 వేల విలువగల తోపుడు బండి ని నాగమణి కి స్ఫూర్తి ఫౌండేషన్ కమిటీ సభ్యులు ధాతల సహాయం ద్వారా చేయూత అందించి వారి ఆర్థికపరమైన భరోసా అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కమిటీ సభ్యులు ఉబ్బన బాబురావు, జల్లి రామకృష్ణ, మర్రెల వెంకటేశ్వరావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, చింతలపూడి కృష్ణ, ఉబ్బన వేణుబాబు, ఎస్కె ముజీమ్ పాల్గొన్నారు.



## నేడు బిల్లుపాడులో జక్కంపూడి రెండవ వర్ధంతి

### హాజరుకానున్న మంత్రి తుమ్మల ఎమ్మెల్యే మట్ట రాఘమై దయానంద్

తల్లాడ జులై 25 :ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కు అత్యంత సన్నిహితులు జక్కంపూడి కృష్ణమూర్తి మరణించి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న నేటికీ జక్కంపూడి కృష్ణమూర్తి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు రాజకీయా లో ముక్కుసూటిగా వ్యవహరిస్తూ నమ్మిన కార్యకర్తలకు అండగా ఉంటూ అతను నమ్ముకున్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తో తుది శ్వాస విడిచే వరకు అతనితోనే కలిసి పనిచేసిన జక్కంపూడి ని మంత్రి కూడా అదే స్ఫూర్తితో అతని వారసుల కలిసి పని చేయడం శుభ పరిణామంగా భావించవచ్చు జక్కంపూడి దాదాపు నాలుగు దశాబ్దాల రాజకీయ చరిత్రలో తుమ్మల వెంటే కలిసి నడిచిన రాజకీయాల్లో కొన్ని సందర్భాల్లో జక్కంపూడి కి పదవులు విషయంలో నిర్లక్ష్యం జరిగిందని విమర్శ ఉన్న దానిని స్వయంగా తుమ్మలే ఒప్పుకున్న సందర్భం కూడా ఉంది ప్రస్తుత రాజకీయాల్లో మండల స్థాయి నాయకులు తనకు ప్రాధాన్యత తగ్గిందని భావిస్తే వెంటనే పెదవి విరిచే పరిస్థితుల్లో జక్కంపూడి మాత్రం అవమానాలు ఎదురైనా తుమ్మల వెంటే నడవడం ఆయన వారసులు కూడా తుమ్మల తోనే కొనసాగడం పై జక్కంపూడి రాజకీయాలు దగ్గరగా ఉండి చూసినవారికి రెండు సమానంగానే కనిపిస్తున్నాయి. మరో విచిత్రం ఏమిటంటే మొదట్లో ప్రాణ స్నేహితులుగా ఉన్న జక్కంపూడి రాయలసీ రాములు మధ్యలో శత్రువులుగా మారి వీధి వక్రీకరిస్తున్న తరుణంలో జక్కంపూడిని పరామర్శించడానికి రాయల శేషగిరిరావు ఇంటికి రాగా నెలలు వ్యవధిలోనే రాయల శేషగిరిరావు మరణించడంతో ఆయన దేహాన్ని సందర్శించడం జక్కంపూడి మిట్టపల్లి వెళ్లడం నెల వ్యవధిలోని కూడా మరణించడంతో మండలాల్లో ఓ పెద్ద దిక్కును కోల్పోగా ఎవరికి వారే మండలంలో రాజకీయాలు చేయడంతో పరిస్థితులు భిన్నంగా మారాయి ఏది ఏమైనా జక్కంపూడి మరణించి అప్పుడే రెండేళ్లు పూర్తి అవుతున్న నేపథ్యంలో ఆదివారం బిల్లుపాడు లో ఉచిత మెగా వైద్య శిబిరం తో పాటు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా కార్యక్రమానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమై దయా నందు హాజరుకానున్నారు

## ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించండి..



తల్లాడ జూలై 25: ప్రభాతవార్త

వర్షా బావ పరిస్థితుల కనుగుణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్ పిలుపునిచ్చారు శనివారం మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామపంచాయతీలో సర్పంచ్ జి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఎల్ నీ ఓ ప్రభావం వల్ల సాగర్ జలాలకు నీరు వచ్చే పరిస్థితి లేనందున రైతులు ప్రత్యామ్నాయ పంటలైన ఆయిల్ సీడ్స్ కందులు పెసర రాగులు పంటలు వేసి లబ్ధి పొందాలని కోరారు సందర్భంగా సిరిపురం మేజర్ కు సాగునీరు విడుదల చేయాలని అన్నారుగూడెం కు నియమించాలని అఖిలపక్ష రైతులు ఏవో కు వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు తుమ్మలపల్లి రమేష్ ఆపద వెంకట రామారావు పొన్నం కృష్ణయ్య కోసూరు వెంకటేశ్వర్లు గోవింద శ్రీనివాసరావు పులి వెంకట నరసయ్య పాల్గొన్నారు



## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

### ముగిసిన మొదటి విడత టీచర్ల ట్రైనింగ్



నేలకొండపల్లి, జూలై 25 ప్రభాతవార్త:

ప్రభుత్వ కార్యక్రమాలను ఖచ్చితంగా అమలు చేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని జిల్లా రిసోర్స్ పర్సన్ ఇటిక్యాల సురేష్ కుమార్ వెల్లడించారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో మూడు రోజుల పాటు ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. మూడో రోజు జిల్లా రిసోర్స్ పర్సన్ ఇటిక్యాల సురేష్ కుమార్ గణితం రేమిడిమేషన్ తరగతులు బోధించారు. గణితంలో మరింత పట్టు సాధించేలా వివిధ అంశాల పై ఉపాధ్యాయులకు తరగతులు బోధించారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ ఎస్ఎల్యం, టీఎల్యం, ఐఎల్యం ల వలన జరిగే ఉపయోగాలను వివరించారు. పాఠశాలలో ప్రతీ రోజు ఒక గంట రిమీడియేషన్ కార్యక్రమంను తప్పకుండా నిర్వహించాలని సూచించారు. మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ప్రతీ తరగతిలో ప్రాధాన్యంగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, ఆర్పీ లు మాదవ్, స్వామి, శ్రీనివాస్, కాంప్లెక్స్ హెచ్ఎం రమేష్, ఉపాధ్యాయులు టి. వెంగళరావు, తొర్తి సురేష్, రామరావు, తొర్తి గురవయ్య, మారగాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలి



నేలకొండపల్లి, జూలై 25 ప్రభాతవార్త:

ప్రస్తుత పరిస్థితులలో ఆరుతడి పంటలనే రైతులు సాగు చేసుకోవాలని ఆజయ్ తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ తేజావత్ శివాజీ వెల్లడించారు. శనివారం అజయ్ తండా గ్రామం లోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ తేజావత్ శివాజీ మాట్లాడుతూ వాతావరణం అనుకూలంగా ఉన్న పంటలనే రైతులు సాగు చేసుకోవాలని అన్నారు. నీటి శాతం తక్కువగా ఉన్నందున్న వరికి బదులుగా ప్రత్యామ్నయ పంటలను రైతులు వేసుకోవాలన్నారు. ఆరుతడి పంటలైన పెసర, కంది, మినుము ఇతరత్రా పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. ఎల్నినో ప్రభావం ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలిపారని పేర్కొన్నారు. కుంటల వలన రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. ఈ అవకాశంను రైతులు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీరణాధికారి శ్రీకాంత్, గ్రామ పంచాయతీ కార్యదర్శి బైరం దినేష్ కుమార్, వార్డు సభ్యులు బాషా, సుశీల, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు వెంకటేశ్వర్లు, వీఓ అధ్యక్షురాలు సక్కుబాయి, గ్రామదీపిక కవిత, ఆశా వర్కర్ విజయ తదితరులు పాల్గొన్నారు.




## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కాంగ్రెస్ విజయమే

నేలకొండపల్లి, జూలై 25 ప్రభాతవార్త:



గత కొద్ది రోజులు గా నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారం పై అటు విద్యార్థులు, ఇటు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటం ఫలితంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు వెల్లడించారు. శనివారం మాట్లాడుతూ ఢిల్లీలో మొదలైన ఉద్యమం దేశ వ్యాప్తంగా నిరసనలకు కారణం అయిందన్నారు. నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంలో ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కేంద్రం లో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ తీరు పై ధర్నా చేపడితే వారి అరెస్టుతో దేశ వ్యాప్తంగా ధర్నాలు, నిరసనలు వెల్లువెత్తాయన్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున చేపట్టిన ఆందోళనల కారణం గా కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయడం కాంగ్రెస్ పార్టీ విజయమన్నారు. ఇప్పటికైనా బిజెపికి కనువిప్పు కలగాలని సూచించారు. కేంద్ర మంత్రి రాజీనామాతో పాటు ఇతర డిమాండ్లు కూడా వెంటనే కేంద్రం అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ మరింత ఉద్యమాలను చేపడుతుందని ఆయన హెచ్చరించారు. ఈ ఉద్యమంకు సంఘీభావం తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, విద్యార్థి, యువజన, కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు అందరూ ఐక్యంగా నడుం బిగించాలని ఆయన పిలుపు నిచ్చారు.

## సజావుగా సర్ ప్రక్రియ

నేలకొండపల్లి జూలై 25 ప్రభాతవార్త :



కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశ పెట్టిన సర్ కార్యక్రమం మండలంలో సజావుగా సాగుతోందని కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చావా కిరణ్ కుమార్ వెల్లడించారు. శనివారం మంగాపురంతండా గ్రామంలో పార్టీ మండలఅధ్యక్షులు పాగర్తి సుధాకర్ తో కలిసి పర్యటించారు. బిఎల్ఓల దగ్గరకు వారు వెళ్లి సర్ ప్రక్రియ వివరాలు తెలుసుకొని అభినందించారు. కుమార్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ బిఎల్ఏ లు బిఎల్ఓ లకు సహకరించాలని అన్నారు. మండల వ్యాప్తంగా 94 శాతం సర్ కార్యక్రమం పూర్తి కావడం జరిగిందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువత ఓట్ హక్కు పొందాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బీజేపీ అధ్యక్షులు పాగర్తి సుధాకర్, మండల నాయకులు తేజావత్ మల్లికార్జున, జెల్లా సురేష్, రాయల మురళీకృష్ణ, కొదమగుండ్ల స్వామిదాసు, పుట్ట సత్యనారాయణ, సూరేపల్లి జ్ఞానరత్నం, అల్లూరి కృష్ణారావు, బిజెపి బిఎల్ఏలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు...

.కారేపల్లి జూలై 25 ప్రభాతవార్త

శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. రాందాస్ నాయక్ తనయుడు మాలోత్ విగ్నేష్ నాయక్ పాల్గొన్నారు.సేవా కార్యక్రమాలతో జన్మదినాన్ని జరుపుకుంటూ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు భారీ కేక్‌ను కట్ చేసి ర్యాలీ నిర్వహించిన అనంతరం సినిమా హాల్ సెంటర్ పార్టీ కార్యాలయం నందు అన్నదానం నిర్వహించారు.

### సర్పంచ్ టోనీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం......

సర్పంచ్ మెదరి టోనీ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాననిర్వహించారు. యువత, పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా రక్తదానం చేశారు. ఒకరి ప్రాణాలను కాపాడే గొప్ప దానంగా రక్తదానా న్ని అభివర్ణిస్తూ, ఎమ్మెల్యే జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం స్ఫూర్తిదాయకమని ఆ పేర్కొన్నారు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, రహదారులు, విద్య, వైద్యం, తాగునీటి సౌకర్యాల అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. .ఈ కార్యక్రమంలో రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే తనయుడు యువజన నాయకులు మాలోత్ విగ్నేష్ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రామ్మూర్తి నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు,సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్లు అడ్డగొడ ఐలయ్య, డేగల ఉపేందర్,కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, పెద్దబోయిన ఉమాశంకర్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్, హీరాలాల్, దండు ప్రవీణ్,యాకుబ్ అలీ,నాగులు, భీముడు, తాజుద్దీన్, షరీఫ్కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో

# ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

## ఉదయం నుండి భక్తులతో కిటకిట లాడిన దేవాలయాలు

ప్రభాతవార్త కల్చరల్ జూలై 25

హిందూ సనాతన ధర్మంలో ఏకాదశి కి అత్యంత ప్రాముఖ్యత ఉన్నది. ఆషాడ మాసంలో వచ్చే ఈ పవిత్రమైన రోజునే శ్రీ మహావిష్ణువు క్షీ రసాగరంలో యోగ నిద్రలోకి ఉపక్రమిస్తారని భక్తుల నమ్మకం. అందుకే దీనిని శయన ఏకాదశి, లేదా దేవశైని అని కూడా అంటారు. ఈ రోజు నుంచే చతుర్మాస వ్రతం ప్రారంభమవుతుంది. సంవత్స రం మొత్తం మీద 24 ఏకా దశలు వస్తాయి.( ప్రతినెలా కష్టపక్షంలో ఒకటి, శుక్లపక్షంలో ఒకటి వస్తాయి)ఏకాదశి అంటే 11 అని అర్థం మనకు ఉన్నటువంటి ఐదు జ్ఞానేంద్రియాలు, ఐదు కర్మేంద్రియాలు వీటిని పని చేయించే మనసు కలిపితే 11 ఈ ఏకనుముఖంగా పనిచేసే సమయమే



ఏకాదశి.నిజానికి ఒక రకంగా పరిశీలిస్తే ఇది ప్రకృతిలో జరిగే మార్పులకు (పంచభూతాలు, సూర్య,చంద్రులు, గ్రహాలు పరస్పరం సంబంధాన్ని వాటి గమనాన్ని మార్పులు బట్టి) సాంకేతికంగా చెప్పుకోవచ్చు. ఉత్తర దిశగా ఉన్న సూర్యుడు, ఈరోజు నుండి దక్షి ణ దిశగా వాలుతున్నట్లు కనిపిస్తాడు.

**తొలి ఏకాదశి విశిష్టతలు.. యోగ నిద్ర.**

శ్రీమహావిష్ణువు నాలుగు నెలల పాటు యోగ నిద్రలో ఉండి కార్తీక శుద్ధ ఏకాదశి రోజున నిద్ర మేల్కొంటారని పురాణాలు చెబుతున్నాయి. ఉపవాసం మరియు జాగరణ...తొలి ఏకాదశి నాడు రోజంతా ఉపవాసం ఉండి రాత్రి వేళలో శ్రీమహావిష్ణువు పారాయణం, భజనలతో జాగరణ చేయడం వలన జన్మ, జన్మల పాపాలు తొలగిపోతాయని భక్తులను నమ్మకం.

**పేలా పిండి నైవేద్యం సంస్కృతి..**

ఈ పర్వదినాన శ్రీ మహావిష్ణువుకి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, కొత్తగా పండించిన పంటలతో చేసిన పేలాల పిండిని నైవేద్యంగా సమర్పించడం తెలుగు రాష్ట్రాల్లో అనాదిగా వస్తున్న ఆచారం. ఏకాదశి సందర్భంగా అన్నదానం, వస్త్ర దానం చేయటం అత్యంత పుణ్యపదంగా భక్తులు భావిస్తారు.

## బి.ఎల్.ఎ ల పనితీరును పరిశీలించిన రాణా ప్రతాప్ సింగ్ రాథోడ్

### ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై సమీక్ష, నేతలతో కలిసి పోలింగ్ కేంద్రాల సందర్శన

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



పినపాక నియోజకవర్గ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రాణా ప్రతాప్ సింగ్ రాథోడ్, పినపాక నియోజకవర్గ ఈఆర్వో కోఆర్డినేటర్ గాదే కేశవరెడ్డి శనివారం బూర్గంపహాడ్ మండలంలో బి.ఎల్.ఎ ల పనితీరును పర్యవేక్షి ంచారు.ఈ సందర్భంగా నాయకులు మండలంలోని 210, 214, 215, 216, 220, 221, 225, 226 నెంబర్ పోలింగ్ స్టేషన్లను సందర్శించి, అక్కడ జరుగుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులపై బి.ఎల్.ఓ లు, బి.ఎల్.ఎ లతో చర్చించారు.ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పూలపల్లి సుధాకర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి వారాల వేణు,పోలింగ్ స్టేషన్ 225 లక్ష్మీ ్మపురం బి.ఎల్.ఓ బి. దేవకరణ్, బి.ఎల్.ఎ బాదం వెంకటేశ్వర రెడ్డి, 226 బూత్ బి.ఎల్.ఓ యు. వెంకమ్మ, బి.ఎల్.ఎ బాదం సంజీవరెడ్డి, 221 కృష్ణసాగర్ బి.ఎల్.ఓ సోడే నాగరత్నం, సర్పంచ్ తాటివాణి, 210 బూత్ బి.ఎల్.ఎ నరేష్ యాదవ్, బి.ఎల్.ఓ లాలమ్మ, 214 బూత్ బి.ఎల్.ఓ బి. హేమలత, బి.ఎల్.ఎ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, 215 బూత్ బి.ఎల్.ఓ కే. బాలమ్మ, బి.ఎల్.ఎ వారాల వేణు, 216 బూత్ బి.ఎల్.ఓ నాగమణి, బి.ఎల్.ఎ చెంచలపు శ్రీనివాస్ రావు, 220 ముసలమడుగు బి.ఎల్.ఓ దేవకుమారి, తిరుపతి చంటి, ఇల్లంగి లాలయ్య, గుంటక శేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు

జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 25:

వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మలోతు రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మాలోతు మంగీలాల్ నాయక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలోని పేదల సంక్షేమం, అభివృద్ధికి రాందాస్ నాయక్ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా చంద్రుగొండ, పాపకొల్లు క్రాస్ రోడ్డు, ఆటో స్టాండ్ల వద్ద ఆటో డ్రైవర్లకు, గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. నాయకులు మల్లెల నాగేశ్వరరావు, దుద్దుకూరి మధుసూదన్ రావు, ఆర్కే నాయుడు, చౌడం నరసింహారావు, సర్పంచులు కొర్సా రమేష్, రామిశెట్టి రాంబాబు, లచ్చు నాయక్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి సందర్భంగా పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



ఆషాఢ శుద్ధ ఏకాదశి అయిన తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం బూర్గంపహాడ్ మండలంలో ఆలయాలలో తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బూర్గం పహాడ్ గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు సత్య వ్రతా శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజామున స్వామి వారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం స్వామి వారిని పూలతో, పండ్లతో అంగరంగ వైభవంగా అలంకరించారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులందరూ సామూహికంగా శ్రీ ఆంజనేయ స్వామి స్తోత్రం, హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ సందర్భంగా అర్చకులు సత్య వ్రతా శర్మ మాట్లాడుతూ తొలి ఏకాదశి రోజున ఉపవాసం, జాగరణం, విష్ణు స్మరణ చేయడం వల్ల సకల పాపాలు తొలగి, సుఖ సంతోషాలు కలుగుతాయని భక్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. చివరగా భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## బ్యాక్ లాగ్ ఖాళీలకు దరఖాస్తులు ఆహ్వానం

### టి.ఎస్.ఆర్.ఎస్. ప్రధానోపాధ్యాయుడు వేము రాజు

ఏన్కూరు,జులై 25, ప్రభాత వార్త



:మండల కేంద్రమైన ఏన్కూరు (బాలురు).. వైరా (బాలికల) తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయాలల్లో 6,7,8 త రగతుల బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీకి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు టీ.ఎస్.ఆర్. ఎస్.ప్రధా నోపాధ్యాయుడు వేము రాజు తెలిపారు.ఈ సందర్భంగా వేము రాజు విలేఖరులతో మాట్లాడుతూ..2026..27 విద్యా సంవత్సరానికి 6,7,8 తరగతులలో ఉన్న బ్యాక్ లాగ్ ఖాళీల భర్తీకి పాఠశాల స్థాయి ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థుల నుండి దరఖాస్తులు 27/07/2026..నుండి 28/07/2026 తేదీల్లో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని ఆయన అన్నారు.ప్రవేశ పరీక్ష తేదీ: 30/07/2026 పరీక్ష సమయం: ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతుందని ఆయన తెలిపారు.అర్హత కలిగిన బాలు రు తమ దరఖాస్తులను టి.ఎస్.ఆర్.ఎస్.!! జె.సి.(బాలుర), ఏన్కూరులో..అలాగే అర్హత కలిగిన బాలికలు తమ ద రఖాస్తులను టి.ఎస్.ఆర్.ఎస్.!! జె.సి.(బాలికల),వైరాలో నిర్ణీత తేదీలు..సమయాలలో సమర్పించాలని ఆయన అన్నారు.అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## 44 డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఒకరికి ఏడు రోజుల జైలు

### 43 మంది వాహనదారులకు ఒక్కొక్కరికి 10 వేలు జరిమానా విధించిన న్యాయమూర్తి

### ప్రాసిక్యూషన్ కు సహకరించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.

ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు చేసిన 44 డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులల్లో ఒకరికి ఏడు రోజుల జైలు శిక్ష, మరో 43 మంది వాహనదారులకు ఒక్కొరికి 10 వేల రూపాయల చొప్పున నాలుగు లక్షల ముప్పై వేల రూపాయల జరిమానా విధిస్తూ స్పెషల్ మొబైల్ కోర్టు గౌరవ న్యాయమూర్తి శ్రీమతి బి. నాగలక్షి ్మ తీర్పు చెప్పారు.అదేవిదంగా నెంబర్ ప్లేట్ లేకుండా పట్టుబడిన ఒకరికి, ముగ్గురు మైనర్ డ్రైవర్లకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఖమ్మం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ బెల్లం సత్యనారాయణ గారు మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు, ప్రాణనష్టం సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రజలు తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా దృష్టిలో ఉంచుకొని మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించి, సురక్షి తమైన రహదారి ప్రయాణానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రాసిక్యూషన్ కు సహకరించిన అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## నరసాపురం హైస్కూల్ ను సందర్శించిన ఎమ్మెల్యే ఐటీడీఏ పీవో



దుమ్ముగూడెం ప్రభాతవార్త :

భద్రాచలం శాసనసభ సభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు భద్రాచలం ఐ.టి.డి.ఎ. ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ శనివారం నాడు నరసాపురం గ్రామంలోని సూది రెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష ్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం సందర్శించారు పాఠశాలలో మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు పాఠశాలలో త్రాగునీటి కొరత అధికంగా ఉందని ప్రతినెల నాలుగువేల రూపాయలు ఖర్చు పెడుతున్నామని గ్రామంలోని మిషన్ భగీరథ గ్రిడ్ నుండి డైరెక్ట్ గా పాఠశాలకు కనెక్షన్ ఇప్పించాలని అలాగే మంచినీటి బోర్ ని కూడా పాఠశాలలో ఏర్పాటు చేయాలని ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు ఎమ్మెల్యే పిఓ దృష్టికి తీసుకువెళ్లారు సమస్యల పట్ల ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు అనంతరం పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పూజారి రత్నకుమారి ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు పాఠశాలకు విచ్చేసిన భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు ఐటిడిఎ ప్రాజెక్టు ఆఫీసర్ రాహుల్ లకు పూల గుచ్చాలు అందించి ఘనంగా శాలువాలతో సత్కరించి సన్మానించారు. పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు



# ఏన్కూరులో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు.

ఏన్కూరు,జూలై 25, ప్రభాతవార్త :

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి..వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోతు రాందాసు నాయక్ జన్మదిన వే డుకలను మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో మాలోతు వి గ్నేష్ కలిసి ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రమైన ఏన్కూరులో ప్రధాన కూడలి నందు కేక్ కట్ చేసి..పంపిణీ చేసి మాలోతు రాందాస్ నాయక్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాట్లాడుతూ.. వైరా నియోజకవర్గాని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఎంతో కృషి చేయడం జరుగు తుందని మునుముందు కూడా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడిపిం చాలని కాంగ్రెస్ శ్రేణులు కోరారు.ఆయన ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో దేవుడు కృప ఎల్లప్పుడూ ఉండాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రిలోని రోగులకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఫ్రూట్స్..బ్రెడ్ ప్యా కెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుగ్గులోతు లచ్చిరాం నాయక్,ఏ బ్లాక్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్, సర్పంచులు ఇంజం శేషగిరిరా వు,లక్ష్మ,మాజీ ఎంపీటీసి మేడా ధర్మా రావు,వ్యవసాయ మార్కెట్ మాజీ కమిటీ చైర్మన్ భూక్య లాలునాయక్,జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు,జిల్లా పార్టీ కార్యదర్శులు కొప్పుల ప్రభావతి రెడ్డి,తంబళ్ల సామేలు,కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు,ఓబీసీ మండల అధ్యక్షుడు,మొగిలి నాగరాజు,మాలోతు నర సింహారావుగాలిబ్,పూర్ణ కంటి మైసవ రావు,స్వర్ణ ప్రహ్లాద రావు,తాళ్లూరి నవీన్, నల్లమల శివకుమార్,వాసిరెడ్డి నా గేశ్వరరావు,గుర్రం రవి,పటాన్ మజీద్ ఖాన్,శివ శంకర్ వరప్రసాద్,ఇవ్వూరి సైదులు,దుద్దుకూరి భాస్కరరావు,వీరు నాయక్,మాదినేని లెనిన్,మాదినేని అ శోక్,చందమామ నరసింహారావు,భూక్య జగియా,ముక్తి వెంకటేశ్వర్లు,మా చర్ల శ్రీను,సాయి రోహిత్,పంతగాని నరే ష్,కట్టా సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు,తదిత రులు పాల్గొన్నారు.



# దైవ చింతనతో మానసిక ప్రశాంతత.

## శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి..

**పద్మావతి అమ్మవార్ల దేవాలయాలలో పూజలు.**

**వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్.**

ఏన్కూరు, జూలై 25, ప్రభాత వార్త

:దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని..వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు.మండల పరిధిలోని రేపల్లెవాడ..నాచారం గ్రామాల మధ్య వెలిసిన శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి..పద్మా వతి అమ్మవారి దేవాలయాలలో తొలి ఏకాదశి పండుగ సందర్భంగా స్వామివార్లకు మాలోతు రాందాస్ నాయక్ కు టుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ముందుగా ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ దంపతులకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం వేద పండితులు..మాలోతు రాందాస్ నాయక్ దంపతులకు వేద ఆశీర్వ చనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆలయ మేనేజర్ ప్రసాద్ మాలోతు రాందాస్ నాయక్ దంపతులకు పట్టు వస్త్రాలు బహుకరించారు.మాలోతు రాందాస్ నాయక్ జన్మదిన సందర్భంగా స్థానిక మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.అదే విధంగా ఏన్కూరు గ్రామ సమీపాన సీతారామ కాలవ దగ్గర ఉన్న ఫామ్ ఆయిల్ తోటలో మాజీ ఎంపీటీసీ మేడా ధర్మారావు గృహము నందు వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాం దాస్ నాయక్ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి కార్యకర్తలకు..నాయకులకు పంపిణీ చేశారు.ఈ కా ర్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు స్వర్ణ నరేంద ర్, మాజీ ఎంపిటిసి మేడా ధర్మారావు,జిల్లా కాం గ్రెస్ కార్యద ర్శి తంబళ్ల సామేలు,ఓబీసీ మండల అధ్యక్షుడు మొగిలి నాగరాజు,యూత్ మండల అధ్యక్షుడు నిమ్మ ల నాగేశ్వర రావు,వాసిరెడ్డి నాగేశ్వరరావు,ముక్తి వెంకటేశ్వర్లు,మాదినేని అశోక్,గాలిబ్,నిమ్మల నరేందర్,సర్పంచు లు,ఉపసర్పంచులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయ కులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు



# రాజకీయాలకతీతంగా “ సర్ ”ను నిర్వహించాలి

**- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 25 ప్రభాతవార్త :

రాజకీయాల కతీతంగా ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ “ సర్ ”ను నిర్వహించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సూచించారు. శనివారం ఫూలే ఆశయసాధన సమితి ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్యకేంద్రంలో జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగాధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షత వయంచి మాట్లాడుతూ చైతన్యవంతమైన తెలంగాణలో మిగతారాష్ట్రాల మాదిరిగా ఓటర్ల తొలగింపు కుటిలయత్నాలు చెల్లవని, వారంరోజులపాటు ప్రజా సంఘాలు, సామాజిక ఉద్యమకారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. పాస్ ఆధ్వర్యంలో “ సర్ ” ప్రక్రియపై నిర్వహించిన సెమినార్‌లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలతో పోల్చితే నగరాల్లో సర్ ప్రక్రియ మందకొడిగా కొనసాగుతున్నదన్నారు. తమ నియోజకవర్గంలో బిఎల్‌ఓలు, బిఎల్ఎల సహకారంతో ఇప్పటివరకు 58శాతం సర్ ప్రక్రియ పూర్తి చేయించామని, ఇంకా వారంరోజుల సమయంలో 80శాతం ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు తెలిపారు.ప్రొఫెసర్ డాక్టర్ రాజారాం మాట్లాడుతూ సర్ ప్రక్రియలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఆగస్టు 3 వరకు ఈ ప్రక్రియ పూర్తికానుందని, ఆగస్టు 8వ తేదీన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలువడుతుందని వివరించారు. 141 కోట్ల జనాభాకు సర్ ప్రక్రియ కొనసాగుతుందని, రెండో విడతలో ఆరు రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో సర్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ వెంకటనారాయణ మాట్లాడుతూ సర్ ఫారంలో ఉన్న సంక్లిష్టత లను తొలగించాలన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్రం ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు,రచన జర్నలిజం కళాశాల ప్రిన్సిపల్ ఆర్. ఉమామహేశ్వర్ మాట్లాడుతూ సర్ ప్రక్రియ పై మీడియా ప్రజలను మరింత చైతన్యవంతులను చేయాల్సి ఉందని అలాగే ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైన తర్వాత కూడా అభ్యంతరాలు ఉంటే పరిష్కరింప చేసేలా మీడియా కృషి చేయాలని పిలుపునిచ్చారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధ్యాపకులు డా.యాదగిరి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం బలోపేతం కు సర్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.ఈ సందర్భంగా ఆచార్య కూరపాటి వెంకట్ నారాయణ చైర్మన్ అకాడమీ, తెలంగాణ గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేయూ మాజీ రిజిస్ట్రార్ సదానందం, డాక్టర్ కూరపాటి రమేష్, పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు బాబు యాదవ్, ఉపాధ్యాయులు దామెర ఉపేందర్, రాజ్ మహమ్మద్, పాస్ నాయకులు డాక్టర్ తాడూరి శాస్త్రి, గొడిశాల సత్యనారాయణ గౌడ్, డాక్టర్ నల్లారి శ్రీనివాస్, జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నరసింహా రాములు,డాక్టర్ వంగాల సుధాకర్, డాక్టర్ సంపత్ కుమార్,డి.రామాచారి, డా. మోటె చిరంజీవి, సురేందర్, శ్రవణ్ తో పాటు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు




# కేజీబీవీ..యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

**కేజీబీవీ,యుఆర్ఎస్,సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై సీఎం కి పోస్ట్ కార్డుల వినతి.**

**29 రోజుల సమ్మె వేతనం తక్షణమే చెల్లించాలి..**

**టీఎస్ యూటీఎఫ్ డిమాండ్.**

ఏన్కూరు,జూలై 25, ప్రభాతవార్త :

కేజీబీవీ..యుఆర్ ఎస్..సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని..తెలంగాణ ప్రభుత్వాన్ని టీ ఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది.టీఎస్ యూటీ ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా..ముఖ్యమంత్రి ఏనుము ల రేవంత్ రెడ్డికి కేజీబీవీ..యుఆర్ఎస్..సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై పోస్ట్ కార్డు ఉద్యమాన్ని మండల కేంద్రం లో టీఎస్ యూటీ



ఎఫ్ మండల అధ్యక్షులు బి.రామ్ చంద్..ప్రధాన కార్యదర్శి మూడ్.పుల్లయ్య కార్యక్రమాన్ని ప్రా రంభించారు.ఈ సందర్భంగా బి.రామ్ చంద్..మూడ్ పుల్లయ్య మాట్లాడుతూ..కేజీబీవీ..యుఆర్ఎస్..సమగ్ర శిక్ష ఉ ద్యోగ ఉపాధ్యాయులు దశాబ్దాలుగా శ్రమదోపిడికి గురవుతున్నారని వారు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇ చ్చిన హామీ మేరకు వారి సర్వీసును క్రమబద్ధీకరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగస్తులకు ఇ స్తున్న హెల్త్ కార్డ్స్ ను వారికి కూడా జారీ చేయాలని..మిగతా ఉపాధ్యాయులకు వర్తింపజేసే అన్ని రకాల సెలవులు ఇవ్వాలని వారు కోరారు.గతంలో చేసిన సమ్మె కాలానికి చెందిన 29 రోజుల వేతనం తక్షణమే చెల్లించాలని వారు కోరారు. కేర్ టేకర్లను నియమించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఈ పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా ప్రభు త్వంలో కదలిక రావాలని వారు కోరారు.లేని పక్షంలో రాబోయే కాలంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హె చ్చరించారు.ఈ కార్యక్రమంలో యూటీ ఎఫ్ నాయకులు రాఘవరావు,శ్రీదేవి,శంకర్ రావు,నరసింహారావు, దివ్య,కేజీ బీవీ ఇంచార్జ్ శ్రవంతి,విజేత,మంగతాయి, నీలావతి,శైలజ, రాధిక,అపర్ణ,సరిత,కవిత,స్వరూప,జ్యోతి,తులసి,మంగ మ్మ,ప్రసాద్, శివాజీ,సుమన్,లత,హరిత,తదితరులు పాల్గొన్నారు.

# బీరన్న గుడిలో బోనాల వేడుక

గూడూరు, జూలై 25, ప్రభాతవార్త

పట్టణంలోని గొల్లగూడెంలో ఉన్న బీరన్న ఆలయం శనివారం బోనాల వేడుకకు వేదికగా మారింది. తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా గొల్లగూడెంలోని కురుమ కుటుంబాలు పండుగ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం ఆషాఢమాసంలో వచ్చే తొలి ఏకాదశి నాడు ఈ వేడుకలు జరుపుకోవడం గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితిగా వస్తున్నది. పండుగ సందర్భంగా శనివారం ఉదయం నుండే బీరన్న గుడి వద్ద దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సెంటర్‌లో కురుమ సంఘం జెండాను ఆవిష్కరించారు. అదే రోజు సాయంత్రం ఇంటింటికి బోనాలతో తరలిన మహిళలు బీరన్న గుడి వద్దకు డోలు వాయిద్యాలు, నృత్యాల మధ్య ఊరేగింపుగా వెళ్లారు. గుడి ప్రదక్షిణ చేసి గుడిలో బోనాలను వరసగా పేర్చి దేవతలకు సమర్పించారు. పాడి పంటలు సమృద్ధిగా ఇవ్వాలని దేవతలకు మొక్కుకున్నారు. అదేవిధంగా మండలంలో కురుమ కుటుంబాలు నివాసముండే పలు గ్రామాలలో కూడా తొలిఏకాదశి సందర్భంగా బీరన్న దేవుడికి బోనాలు సమర్పించారు. బొల్లెపెల్లి గ్రామంలో జరిగిన వేడుకల్లో పలువురు ప్రత్యేక వస్త్రధారణతో సందడి చేసారు. ఆలయ ప్రాంగణం వద్ద మహిళలు ఊయల పాటలు పాడుతూ దేవతలను ప్రార్థించారు. గొల్లగూడెంలో జరిగిన వేడుకల్లో కురుమ కుల పెద్దలు చీర భిక్షపతి, కుండె కిషన్, మండల మల్లేష్, మండల కొమురయ్య, శ్రీనివాస్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు

గూడూరు, జూలై 25, ప్రభాతవార్త

గ్రామాల్లో గంజాయితో పాటు ఇతర మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు గ్రామ స్థాయిల్లో ‘విలేజ్ యాంటీ డ్రగ్ కమిటీల’ను ఏర్పాటు చేయనున్నట్లు గూడూరు సిఐ వినయ్‌కుమార్ వెల్లడించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండలంలోని సర్పంచ్‌లతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి దశలో మండలంలోని 20 గ్రామాలను ఎంపిక చేసి అక్కడ ప్రత్యేక కార్యాచరణను అమలు చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకొరకు గాను ప్రతి గ్రామంలో సర్పంచ్ సారథ్యంలో విలేజ్ యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామ ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు, ఇతర భాధ్యతాయుత వ్యక్తులను ఈ కమిటీలలో భాగస్వాములను చేయడం జరుగుతుందన్నారు.